# రూ. 56 వేల కోట్ల అప్పుల్లో సివిల్

రూ. 11,500 కోట్ల నష్టంలో కార్పోరేషన్



- ఇరిగేషన్‌లో తప్పు చేసిన వారిని వదిలేది లేదు
- విచారణ జరిపించి తీరుతాం
- శాసనసభ సమావేశాల్లో మంత్రి ఉత్తమ్ వెల్లడి


16లో...


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 21, డిసెంబర్ 2023 | 16 పేజీలు

# కరోనా కలకలం

- నమోదవుతున్న కేసులు
- రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు
- అప్రమత్తమైన వైద్యాధికారులు

**ప్రభాతవార్త, సూర్యాపేట :** రాష్ట్రంలో కరోనా కలకలం రేపుతుంది. గత రెండేళ్లుగా కరోనా వైరస్‌ను ప్రజలు మర్చిపోయి ప్రశాంతమైన జీవనం గడుపుతున్నారు. కొద్ది రోజులుగా రాష్ట్రంలో తిరిగి కరోనా కలకలం ఏర్పడడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. రెండు రోజులుగా రాష్ట్రంలో తొమ్మిది కరోనా కేసులు నమోదైనట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. సబ్‌వేరియంట్ గుర్తింపుకు జాగ్రత్తలు తీసుకోవాలని వేరియంట్ ప్రబలకుండా చూడాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించడంతో రాష్ట్రంలో వైద్యశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హైద్రాబాద్‌లో వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలోనే కాకుండా దేశంలోని పలు ప్రాంతాల్లో కూడా కేసులు నమోదవుతుండడంతో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మరింత అప్రమత్తమైంది.

2లో...




# తహసిల్దారమ్మ కనుసైగలతోనే రికార్డులు తారుమారా..?

- రికార్డులను సైతం మాయం చేసిన అధికారులెవ్వరు..?
- రెవెన్యూ కార్యాలయంపై నమ్మకం కోల్పోతున్న మండల ప్రజలు
- ప్రభుత్వ భూములను సైతం వదలని విశాల హృదయం ఆమెది
- సర్వే నెంబర్లు మార్చి పట్టాలు చేసిన వైనం
- ఒకే దగ్గర సుమారు ఐదేళ్లు విధులు నిర్వహించిన ఘనత ఆమె సొంతం

చింతపల్లి ప్రభాతవార్త: చింతపల్లి మండల తహసిల్దార్ కార్యాలయం పేరు చెబితే మండల ప్రజలు షాక్ అవుతున్నారు. దీనికి ప్రధాన కారణం గతంలో ఇక్కడ సుమారు ఐదేళ్లు తహసిల్దార్‌గా విధులు నిర్వహించింది ఎవ్వరంటే విశాలాక్షి మేడమ్ అని మండల ప్రజలు కరాఖండిగా చెప్పుకుంటున్నారు.

2లో..

# చేనేత రంగం

## భారతీయ సంస్కృతిలో ఒక భాగం




- చేనేత రంగం గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ప్రోత్సాహకారంగా ఉంది
- తెలంగాణలో నేసిన వస్త్రాలు ప్రపంచంలోనే ప్రఖ్యాతి గాంచాయి
- పోచంపల్లి అభివృద్ధికి నా వంతు కృషి చేస్తా
- భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము

**భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :** చేనేత రంగంలో జరుగుతున్న కృషి గొప్పదని, చేనేత కళను వారసత్వంగా మరొకరికి అందించడం అభినందనీయమని భారత రాష్ట్రపతి ద్రౌపతిముర్ము అన్నారు. శీతకాలం విడిదిలో భాగంగా బుధవారం భూధాన్‌పోచంపల్లి సందర్శనకు వచ్చిన భారత రాష్ట్రపతికి హెలిప్యాడ్ వద్ద రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ధనసూరి అనసూయ సీతక్క, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, కేంద్ర జవులి శాఖ కార్యదర్శి రచన షా, రాష్ట్ర చేనేత శాఖ కార్యదర్శి అలుగు వర్షిణ, జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జండగే ఘన స్వాగతం పలికారు.

16లో...



# కరోనా కలకలం

మొదటి పేజీ తరువాయి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కూడా ముందస్తు చర్యలు చేపట్టారు. 2019 డిసెంబర్‌లో మొదటిసారిగా చైనాలో గుర్తించారు. 2020 జనవరిలో భారతదేశానికి వ్యాపించడంతో వివిధ రాష్ట్రాల్లో భారీగా కరోనా వైరస్ కేసులు నమోదయ్యాయి. వేలాది మంది మృత్యువాత పడ్డారు. మరికొందరు చికిత్సలు చేయించుకుని ప్రాణహాని నుండి బయటపడ్డారు. సుమారు సంవత్సరన్నర కాలం పాటు కరోనా మహమ్మారితో జనం ఎన్నో ఇబ్బందులు పడ్డారు. ప్రాణ నష్టం సంభవించడంతో పాటు కొందరు ఆర్థికంగా నష్టపోయారు. ఆ తరువాత కరోనా తగ్గుముఖం పట్టడంతో ఊపిరి పీల్చుకున్నారు. కరోనా వైరస్ డెల్టా, ఒమిక్రాన్ వేరియెంట్‌లుగా రూపాంతరం చెంది ప్రజలకు సోకడంతో నియంత్రించేందుకు ప్రభుత్వం, వైద్యశాఖ అధికారులు ఎంతో కృషి చేశారు. కోవాక్జిన్, కోవీషీల్డ్ వ్యాక్సినేషన్‌లను మూడు విడతలుగా పంపిణీ చేశారు. మొదటి, రెండవ విడతతో పాటు బూస్టర్ డోస్ పంపిణీ చేసి కరోనా సబ్‌వేరియంట్‌లను నియంత్రించారు. ప్రస్తుతం జెఎన్1 సబ్ వేరియెంట్ అని అధికారులు పేర్కొంటున్నారు. అంతే కాకుండా కరోనా ఒమి క్రాన్ వేరియెంట్‌కు చెందిన జెఎన్1 సబ్ వేరియెంట్ వ్యాప్తి చెందడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. రాష్ట్ర వైద్యశాఖ అధికారుల ఆదేశాల మేరకు నియంత్రణ చర్యలు చేపట్టారు. అన్ని ఆసుపత్రులను సిద్ధంగా ఉంచి కరోనా వేరియెంట్‌ను ఎదుర్కొనేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. వేరియెంట్‌ను కట్టడి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించనున్నారు. మాక్ డ్రిల్ నిర్వహించాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు సిద్ధంగా ఉంచాలని ప్రభుత్వం ఆదేశించింది. సమగ్ర సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందజేయాలని అధికారులకు సూచించారు. ఈ వేరియెంట్‌కు అంతగా భయపడాల్సిన అవసరం లేదని అధికారులు అంటున్నారు. పలు దేశాల్లో కేసులు పెరుగుతుండడంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను అప్రమత్తం చేస్తుంది. కరోనా పరీక్షలు చేస్తున్నారు. ఆసుపత్రుల్లో అవసరమైన కిట్‌లను అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నారు. బుధవారం నుండి టెస్టులు చేస్తున్నారు. జ్వరం, దగ్గు, జలుబు లక్షణాలు ఉన్న వారికి పరీక్షలు చేయాలని వైద్యశాఖ అధికారులు నిర్ణయించారు. ఇళ్లలోనే ఐసోలేషన్‌లో ఉంచి జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు. మాస్కులు ధరించాల్సిన అవసరం లేదని పేర్కొంటున్నారు. తగిన జాగ్రత్తలు అవసరమని సూచిస్తున్నారు. ఈ వేరియెంట్ సోకితే గొంతు, తలనొప్పి, ముక్కు కారడం, జ్వరం వంటి లక్షణాలు ఉంటాయని, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలుగుతుందని వైద్యశాఖ అధికారులు అంటున్నారు. రోజు రోజుకు కేసులు పెరగకుండా వైద్యశాఖ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తం అవుతున్నారు. వేరియెంట్ లక్షణాలు ఉన్న వారిని గుర్తించి పరీక్షలు చేస్తూ తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ రాష్ట్రంలో కరోనా కలకలం ప్రజలను భయాందోళనకు గురి చేస్తుంది. రోజు రోజుకు చలి తీవ్రత పెరుగుతుంది. రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు కూడా పడిపోతున్నాయి. దీంతో ఎంతో మంది జలుబు, దగ్గు, జ్వరం బారిన పడుతున్నారు. వచ్చే ఫిబ్రవరి వరకు చలి తీవ్రత ఉండనున్నందున ప్రజలు ఇబ్బందులు పడక తప్పదు. ఈ క్రమంలో తగిన జాగ్రత్తలు పాటిస్తే తప్ప జలుబు, దగ్గు, జ్వరాల బారిన పడకుండా ఉండవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం కరోనా వేరియెంట్ ప్రబలకుండా వైద్యశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు.

## పైలాన్ జెన్‌కో బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌లో ఖాతాదారుల నగదు మాయం



**నాగార్జునసాగర్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ జెన్‌కో సబ్ పోస్టాఫీస్‌లో పోస్ట్ మాస్టర్‌గా విధులు నిర్వహిస్తున్న రామకృష్ణ ఖాతాదారుల మొత్తాన్ని మాయం చేసినట్లు ఖాతాదారులు ఆరోపిస్తున్నారు. ఖాతాదారుల పాస్ పుస్తకాల్లో జమ చేయాల్సిన నగదు మొత్తాన్ని తను వాడుకున్నట్లు సమాచారం, ఇక్కడ పోస్ట్ ఆఫీస్‌లో అవకతవకలు పై అధికారులకు తెలియడంతో డిప్యూటేషన్‌పై వేరే పోస్ట్‌మాస్టర్‌ను ఇక్కడికి పంపించినట్లు వారు తెలిపారు. ప్రస్తుతం రంగయ్య పోస్ట్‌మాస్టర్ ఖాతాదారుల అంకౌట్‌లో ఉన్న మొత్తాన్ని వారి పాసు పుస్తకాలను తనిఖీ చేసి ఇప్పటి వరకు సుమారు 15లక్షల రూపాయలు గల్లంతు అయినట్లు తెలిపారు.


### 15లక్షల పైన నగదు స్వాహా

ఆందోళనలో ఖాతాదారులు తమ ఖాతాలలో జమ చేసిన నగదు సరి చూసుకుంటున్న ఖాతాదారులు ఇంకా భారీ మొత్తంలో నగదు పోయినట్లు ఖాతాదారులు భావిస్తున్నారు. ఈ విధంగా చేతివాటం ప్రదర్శిస్తున్నారని పలుమార్లు పోస్టల్ ఉన్నత అధికారులకు తెలిపిన పట్టించుకోలేదని ఖాతాదారులు వాపోతున్నారు. సాగర్ కాలనీ వాసులు పోస్ట్ ఆఫీస్‌లో జమ చేసిన మొత్తాన్ని పాస్‌బుక్ తీసుకొనివెళ్ళి తమ మొత్తాన్ని సరిచూసుకోవాలని పోస్టాఫీస్ సిబ్బంది కోరారు.

# తహసీల్దారమ్మ కనుసైగలతోనే రికార్డులు తారుమారా..?

మొదటి పేజీ తరువాయి

ఆమె విధులు ఆనాటి అధికార పార్టీ బీఆర్ఎస్ పార్టీకి తాబేదారుగా, అనధికార గులాబీ నేతగా పని చేస్తూ ఆమె చేసిన నిర్వాహకం అంతా ఇంతా కాదనేది బహిరంగ రహస్యమేనని ఇప్పటికీ మాట్లాడుకోవడం గమనార్హం. ఆమె చేసిన అవినీతి తాలూకా వాసనలు ఇప్పటికీ మండల వ్యాప్తంగా వెదజల్లుతూనే ఉన్నాయని, అందులో ముఖ్యంగా మండలంలోని ప్రభుత్వ భూముల సర్వే నెంబర్లను మార్చి, అక్రమార్కుల వద్ద భారీ ముడుపులు తీసుకొని అక్రమ రిజిస్ట్రేషన్లకు తెరలేపిన అంశంపై నేటికి మండల ప్రజలు గుసగుసలాడుకోవడం విశేషం. అంతేకాకుండా వ్యవసాయేతర భూములను కూడా వ్యవసాయ భూములుగా మార్చిన ఘనత ఆమెకే దక్కుతుందంటే అతిశయోక్తి కాదేమో. గతంలో ఇదే రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్‌గా పనిచేసిన దేవదాస్ కుర్మేడు(గొల్లపల్లి గ్రామశివారు) సర్వే నెంబర్ 247లో గల భూమిని 2016-2017 సంవత్సరంలో కొందరు రైతులు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకోగా పసిగట్టి ఇది భూదాన్ భూమి అని రిజిస్ట్రేషన్లు ఆపి ఆమెండ్మెంట్లు క్యాన్సల్ చేశారు. అట్టి భూమిని 2022 సంవత్సరంలో ఎటువంటి ఆధారాలు లేకుండా కేవలం బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ మాజీ ప్రజాప్రతినిధి అండదండలతో ఒక ఎమ్మార్వోగా ప్రభుత్వ జీతం తీసుకుంటూ ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొట్టిందనే ఆరోపణలు



వచ్చాయి. సదరు తహసీల్దార్ మండలంలో చేసిన ఘన కార్యాలకు రెవెన్యూ అధికారులు అంటేనే అసహ్యం పుట్టించే విధంగా ఉందని, ఇలాంటి అధికారిణి విధి నిర్వహణపై ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఆమె హయాంలో జరిగిన భూ అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టి, నిజా నిజాలని నిగ్గు తేల్చాలని, అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు, అవినీతిని పెంచిపోషించినట్లు తేలితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## బీసీ(ఏ) ఉపకులాల హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నర్సయ్య ఎన్నిక




**అడ్డగూడూరు,ప్రభాతవార్త :** బీసీ(ఏ) ఉపకులాల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అడ్డగూడూర్ మండలం లక్ష్మీదేవి కాల్వకు చెందిన అక్కెనపల్లి నర్సయ్య ఎన్నికయ్యారు. బుధవారం భాదరాబాద్‌లోని బీసీ భవన్‌లో బీసీ(ఏ) ఉపకులాల రాష్ట్ర అధ్యక్షుడు నరహరి, ప్రధాన కార్యదర్శి నరసింహులు ఆధ్వర్యంలో నర్సయ్యను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బీసీ(ఏ) 56 ఉపకులాల హక్కుల పరిరక్షణకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కమిటి నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం కుమారస్వామి, దుబ్బాక రమేష్, నేరేళ్ల విజయకుమార్, మాదరాజు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్యకు శుభాకాంక్షలు తెలిపిన శిఖ అరవింద్ గౌడ్

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** ఆలేరు నియోజకవర్గం నుండి భారీ మెజారిటీతో విజయం సాధించి ఆలేరు ఎమ్మెల్యేగా గెలిచి ప్రభుత్వ విప్‌గా నియమితులు అయిన బీర్ల ఐలయ్యకు యాదగిరిగుట్ట మండల ఓబీసీ అధ్యక్షుడు శిఖర అరవింద్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మా నాయకుడు సాధారణ



కుటుంబం నుండి సామాన్య కార్యకర్తగా మొదలుకొని అతి తక్కువ కాలంలో ఎమ్మెల్యేగా గెలిచి ప్రభుత్వ విప్‌గా నియమితులైనందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామివారి ఆశీస్సులు వారికి ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు.

## అత్యవసర సేవలు సకాలంలో అందించాలి



**మోత్కూర్ ప్రభాతవార్త:** మోత్కూర్ మండలంలో బుధవారం 108, 102 వాహనాలను జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నజీరుద్దీన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అత్యవసర సేవలు సకాలంలో అందించాలని సిబ్బందికి సలహాలు, సూచనలు చేశారు. అనంతరం రికార్డులు పరిశీలించి వాహనాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. 108 పైలెట్లు లాధినేని సోమేశ్వర్, పత్తి సైదులు, ఈఎంటి దినేష్, తొంట భాస్కర్, 102 కెప్టెన్ నవీన్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎంపీటీసీ



**తుర్కపల్లి, ప్రభాతవార్త:** మండలం మోతీరామ్ తండా గ్రామపంచాయితీ కొత్తబాయి తండాకి చెందిన బానోతు బాలునాయక్ మరణించడంతో వారి కుటుంబానికి మాజీ ఎంపీటీసీ రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బానోతు హరినాయక్, ధనావత్ నరసింహ నాయక్, ధనావత్ విజయ్ నాయక్, లావురి తిరుపతి నాయక్, వినోద్ నాయక్, సేవా నాయక్, రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాపై బిఎల్ఓలకు శిక్షణ

*డిండి, డిసెంబర్ 20,ప్రభాతవార్త*



మండలంలోని బూత్ లెవల్ ఆఫీసర్స్(బిఎల్ఓ)లకు స్థానిక ఎంపిడిఓ కార్యా లయంలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మండల తహశీల్దార్ ఎన్.తిరుపతయ్య, ఎంపిడిఓ డానియేల్‌లు మాట్లాడుతూ బిఎల్ఏలు ఓటర్ల జాబితాపై పూర్తి శ్రద్ధ వహించాలని, ఓటరు నమోదు ప్రక్రియలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉంటూ మార్పులు, చేర్పులు, తుది జాబితా వెల్లడి తదితర అంశాలపై దృష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా బిఎల్ఓలకు సంబంధించిన పలు అనుమానాలను నివృత్తి చేశారు. ఈశిక్షణా కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు గొడుగు శ్రీనివాస్, పెనుగొండ శేఖర్, రేణికుంట్ల రాజశేఖర్‌లతోపాటు మండలంలోని బిఎల్ఓలు హాజరయ్యారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

*డిండి, డిసెంబర్ 20, ప్రభాతవార్త*



డిండి మండలకేంద్రానికి చెందిన చింతపల్లి ప్రసాద్ మృతిచెందడంతో డిండి యూవత చేయూత బృందం సభ్యులు ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించి రూ.పదివేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కాగా మండలకేంద్రానికి చెందిన డిండి యువత చేయూత బృందం గ్రామంలో ఎవరు మృతిచెందిన ఆర్థిక సహాయం అందజేస్తున్న విషయం విదితమే. ఈ కార్యక్రమంలో పున్న దినేష్, బాదమోని శ్రీనివాస్‌గౌడ్, ఎ.టి.కృష్ణ, జబ్బు శ్రీశైలం,నూకం వెంకటేష్, గుర్రం రాకేష్, అబ్దుల్ ఖయ్యూమ్, మునగపాటి శ్రీను, కొత్త మధు, దుబ్బ రవి, గౌస్, గుర్రం శేఖర్, పులిజాల రమేష్, కలికర్ల లింగమయ్య,అవుట మల్లేష్, కొంపెల్లి వేణుగోపాల్, నూకం ఆంజనేయులు, బిక్కుమండ్ల రంగయ్య, బొల్ల శైలేష్, శ్రీపతిరావు, ముమ్మడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాలినడకన చెర్వుగట్టుకు..

*కట్టంగూర్, డిసెంబర్ 20, ప్రభాతవార్త*



నకిరేకల్ శాసనసభ్యునిగా కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి వేముల వీరేశం విజయం సాధించాలని, వీరేశం గెలిస్తే తాము నార్కట్‌పల్లి సమీపంలోని చెర్వుగట్టు రామలింగేశ్వరస్వామిని కాలినడకన వచ్చి మొక్కు తీర్చుకుంటామని చెప్పి బయలుదేరారు కట్టంగూర్ మండలకేంద్రంలోని అంబేద్కర్‌నగర్‌కు చెందిన యువకులు. వివరాల్లోకి వెళితే అంబేద్కర్‌నగర్‌కు చెందిన మాతంగి చంటి, రమేష్ రాంచరణ్, గణేష్‌లు బుధవారం కాలినడకన చెర్వుగట్టుకు బయలుదేరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత 30న జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి వేముల వీరేశం విజయం సాధిస్తే తాము కాలినడకన చెర్వుగట్టు రామలింగేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటామని కోరుకున్నామని, అదే ప్రకారంగా తాము బయలుదేరామన్నారు.

## ఘనంగా ప్రతీక్‌రెడ్డి వర్ధంతి వేడుకలు

*కట్టంగూర్, డిసెంబర్ 20, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల,సినిమాటోగ్రఫీశాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తనయుడు కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి 12వ వర్ధంతి కార్యక్రమాన్ని మండల కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు కాంగ్రెస్‌పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొని ప్రతీక్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సతీమణి వేముల పుష్పక్క ప్రతీక్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంతో మంచి భవిష్యత్తు ఉన్న ప్రతీక్‌రెడ్డి ప్రమాదవశాత్తు మృతిచెందడం ఎంతో బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి, మాజీ



పిఏసిఎస్ చైర్మన్ చౌగోని సాయిలు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, మర్రి రాజరత్నం, గోశిక అంజన్‌కుమార్, పోగుల చంద్రయ్యగౌడ్, రెడ్డిపల్లి వీరస్వామి,మేడి శంకర్,చిత్తలూరి లక్ష్మీకాంత్, మేడి విజయ్, మేడి నాగరాజు,ముత్యాల లింగయ్య,ముశం నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీక్ రెడ్డి పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త*



తాను మరణించి 12 సంవత్సరాలు కావస్తున్నా తన పేరున చేపడుతున్న సామాజిక, విద్య వైద్య రంగాలలో చేపడుతున్న సేవా కార్యక్రమాల ద్వారా కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తారని నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య అన్నారు. బుధవారం రాష్ట్ర రోడ్డు భవనాలు మరియు సినిమాటోగ్రఫి మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కుమారుడు కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి 12వ వర్ధంతి సంద ర్భంగా నల్లగొండ పట్టణంలోని కోమటిరెడ్డి ప్రతీక్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల నాయకులతో కలిసి పాల్గొని ప్రతీక్ రెడ్డి చిప్రతపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొనం రక్తదానం చేశారు.ప్రతీ ఒక్కరు మూడు నెలలకోసారి తప్పక రక్తదానం చేయాలని సూచించారు.కార్యక్రమంలో పట్టణ అధ్యఓఉడు గుమ్మల మోహన్ రెడ్డి, బుర్రి శ్రీనివాస్ రెడ్డి,యల్లారెడ్డిగూడెం గ్రామ ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిక్కుల శివ, సింగిల్ విండో డైరెక్టర్ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ ఆరోగ్య పథకాన్ని సద్వినియోగపరుచుకోవాలి

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త*

మారుతున్న సమాజంలో నిత్యం ఏదో ఒక ఆరోగ్యపరమైన సమస్యలను ఎదుర్కొంటున్న పేద మధ్యతరగతి కుటుంబాల సభ్యుల లబ్ది కోసం కామినేని ఆస్పత్రి వారు ప్రవేశపెట్టిన కామినేని ఆరోగ్య పథకాన్ని సద్వినియోగ పరుచుకోవాలని ఆస్పత్రి వర్గాలు కోరారు.గ్రతి కుటుంబంలోని ఐదుగురు సభ్యులకు 3 సంవత్సరాల కాలపరిమితికి గాను రూ.1,20,000/- మేరకు ఉచిత వైద్య సదుపాయాన్ని ఈ పథకం ద్వారా అందిస్తున్నారు.01.01.2024 నుండి ఈ పథకం ప్రారంభం కానున్నందున వెంటనే పథకంలో చేరడానికి ఆస్పత్రిలో సంప్రదించాలని పిఆర్ఓ ఒక ప్రకటనలో కోరారు.గుండె సంబంధిత శస్త్ర చికిత్సలు, అగ్ని ప్రమాద కేసులు, తీవ్రమైన గాయాలు, అవయవాల మార్పిడి, మూత్రపిండాల మార్పిడి, న్యూరో సర్జరీ, క్యాన్సర్ రోగాలకు చికిత్సలతో పాటు డయాలసిస్ పై 50 శాతం రాయితీ ఉంటుందని తెలిపారు.సాధారణంగా జరిగే అన్ని పరీక్షలు ఉచితంగా చేయించుకోవచ్చని, పథకంలో ఉచిత దంత చికిత్స కూడా చేయబడునని తెలిపారు.మరిన్ని వివరాలకు 9490294949, 9491038393, 08680-279999 చరవాణి నెంబర్లపై సంప్రదించాలని కోరారు.

## పలువురి కుటుంబాలకు పుష్పక్క పరామర్శ

*కట్టంగూర్, డిసెంబర్ 20, ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని పలువురు కుటుంబాలను బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి, ప్రముఖ గాయిని వేముల పుష్పక్క పరామర్శించారు. తొలుత మండలకేంద్రానికి చెందిన సుంకరబోయిన మల్లయ్య మృతిచెందడంతో ఆయన మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం అంబటి వాగునకు చెందిన వనం రాములు మృతిచెందడంతో ఆయన మృతదేహంపై పుష్పగుచ్చం ఉంచి నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. తదనంతరం మండలకేంద్రంలోని అంబటివాగునకు చెందిన మల్లెబోయిన ఆంజనేయులు అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ జడ్పీటిసి,పిసిసి డెలిగేట్ సుంకరబోయిన నర్సింహ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి, మాజీ ఎంపిటిసి గట్టిగొర్ల సత్తయ్య, మిట్టపల్లి శివశంకర్, మర్రి రాజరత్నం, గోశిక అంజన్‌కుమార్, నిమ్మల యాదయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు రెడిపల్లి వీరస్వామి, ముక్కాముల శేఖర్, మేడి శంకర్, మేడి నాగార్జున,కాడింగు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అభిమాన నేత కోసం రక్తదానం

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త*



తమ అభిమాన నేత రాష్ట్ర రోడ్డు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కుమారుడు కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి 12వ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న నార్కట్‌పల్లి మండల యూత్ అధ్యక్షుడు చిక్కుల శివ రక్తదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తనయుని పేరున గత 12 ఏళ్ళుగా కూడా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టి నేటి నాయకులకు ఉదామఱణగా నిలిచారు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అని అన్నారు.కార్యక్రమంలో నల్లగొండ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, యల్లారెడ్డి గూడెం ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిఎన్‌జీవో భవన్‌లో క్రిస్టమస్ వేడుకలు

*నల్లగొండ అర్బన్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:*

క్రిస్టమస్ వేడుకలలో భాగంగా బుధవారం పట్టణంలోని టిఎన్‌జీవో భవనంలో ఫ్రీ క్రిస్టమస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జీవో జిల్లా అధ్యక్షులు ఎం.శ్రావణ్ కుమార్ సంఘం జిల్లా కార్యదర్శి కె.కిరణ్ కుమార్, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు కె. దయాకర్‌రావు, జిల్లా కోశాధికారి జయరావు, రాష్ట్రకార్యవర్గ సభ్యులు ఎన్.మురళి, బేతాల్ గోసప్ చర్చి వి జోసెఫ్, సిబిఎస్ చర్చి ప్రదీప్ సామెల్, రీవైవల్ బైబిల్ చర్చి రాజకుమార్, ప్రభాకర్, సాల్మాన్ కుమార్, ఏసుదాసు, రాజకుమార్, బాలచౌరి, కొండల్‌రావు, కాలిందిని పాల్గొన్నారు.



# నాపై చేసిన ఆరోపణలు అవాస్తవాలు

**ఆరోపణలు రుజువు చేస్తే చట్టపరమైన శిక్షకు సిద్ధమే**

*మర్రిగూడ, డిసెంబర్ 20 ప్రభాతవార్త*

ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేశారని గ్రామపంచాయితీకి చెందిన ముగ్గురు తనపై చేసిన ఆరోపణలు అవాస్తమని, విచారణ చేపట్టి నిజాలు నిర్ధారించి ఆరోపణలు రుజువు చేస్తే ఎలాంటి శిక్షకైనా తాను సిద్ధమేనని మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామపంచాయితీ సర్పంచ్ కొర్రా శ్రీనివాస్‌నాయక్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామానికి చెందిన 4వ వార్డు సభ్యులు గిరి యల్లయ్య, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఎస్‌కె రఫీక్, సర్పంచ్ కంటెస్ట్ మెగావత్ దేవానాయక్ గతంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాధు చేశారని, గ్రామపంచాయితీ నిధులు దుర్వినియోగానికి పాల్పడ్డారని ఫిర్యాధు చేయగా ఇట్టి విషయంపై సంబంధిత అధికారులు కూడా విచారణ చేపట్టినట్లు తెలిపారు. కాగా తాను ఎలాంటి అవకతవకలకు పాల్పడలేదని, గ్రామంలో



వ్యక్తిగత కక్షపూరితంగానే తనపై వారు అపోహలు కల్పించి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. నిధుల దుర్వినియోగం ఆరోపణల విషయమై ఎంపీవో ఝాన్సీని ప్రభాతవార్త వివరణ కోరగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామపంచాయితీ నిధుల దుర్వినియోగం అభియోగంపై విచారణ నిర్వహించామని తెలిపారు. సర్పంచ్ చేసిన పనులకు, సంబంధిత రికార్డులను పరిశీలించగా ఎలాంటి అవకతవకలకు పాల్పడినట్లు ఆధారాలు లేవని నివేదిక ఉన్నతాధికారులకు సమర్పించినట్లు ఆమె తెలిపారు.

# టిఎస్ యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

*మర్రిగూడ, డిసెంబర్ 20 ప్రభాతవార్త*




2023-24 విద్యా సంవత్సరానికి గాను మర్రిగూడ మండల టిఎస్ యుటిఎఫ్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పి. పరమేశ్వరి, ప్రధాన కార్యదర్శిగా ఎం. వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా ఎన్. శ్రీనివాసరావు, మహిళా అధ్యక్షురాలిగా స్వప్న, కోశాధికారిగా యాదయ్యలు ఎన్నికయ్యారు. జిల్లా ప్రతినిధులుగా జనార్ధన్, వాసుదేవరావు, సుందరయ్య, దీవంత, మీనాకుమారి, విజయలక్ష్మి, ఉపేందర్, రామకృష్ణలు ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పెరు మాల వెంకటేశం మాట్లాడుతూ రాష్ట్రం లో నూతన ప్రభుత్వం ఆగి పోయిన బదిలీలు, పదోన్నతులు, ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీని ప్రారంభించాలన్నారు. ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు, పిఆర్‌సి అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులుగా కాశిరెడ్డి కృష్ణారెడ్డి, గేర నర్సింహులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పులిపాటి పరమేశ్వరి, యాదగిరి, సైదులు, సంపత్, పురుషోత్తం, రాజుదొడ్డి నర్సింహ, వెంకటకుమార్, నారాయణరెడ్డి, శ్రీను, వెంకటేశ్వర్లు, సులేమాన్, శ్రావణ్, మంజుశ్రీ, యాదయ్య, నాగరాజు, రమేష్‌బాబు, చినజంగయ్య, సుధారాణి, రత్నకుమారి, వసీ మున్నీసా, లక్‌పతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

*కోదాడ రూరల్, డిసెంబర్ 20 ప్రభాతవార్త*

సీనియర్ విద్యార్థులు జూనియర్లకు ఆదర్శంగా ఉండాలని కిట్స్ కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ అన్నారు. బుధవారం పట్టణంలోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లొమా ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగతం, తృతీయ విద్యార్థులకు వీడ్కోలు వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. కళాశాల స్థాపించిన నాటి నుండి నేటి వరకు వేలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యలు పూర్తి చేసి దేశ విదేశాల్లో ఉన్నత స్థాయి ఉద్యోగాలు ఉన్నాయని, జూనియర్ విద్యార్థులు సీనియర్లను ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. కళాశాల అకాడమిక్ అడ్వయిజర్ పోతుగంటి నాగేశ్వరరావు, డాక్టర్ సిహెచ్. నాగార్జునరావులు మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుందన్నారు. ఉన్నత ప్రమాణాలతో కళాశాల



రాష్ట్రంలో పేరుగాంచిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కళాశాల ప్రిన్సిపాల్ గాంధీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు రమేష్, జనార్ధన్, స్రవంతి, నరేష్‌రెడ్డి, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు అరెస్టు

*కోదాడ రూరల్, డిసెంబర్ 20 ప్రభాతవార్త*

విలాసాలకు అలవాటు పడి గంజాయి సేవిస్తూ ఖర్చుల కోసం గంజాయి విక్రయించేందుకు అక్రమంగా రవాణా చేస్తున్న ఇరువురిని బుధవారం అరెస్టు చేసినట్లు పట్టణ సిఐ రాము తెలిపారు. సిఐ రాము తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన అవిడి రాఘవ, ముడియాల వీరసాయిరెడ్డి, గంధం సునీల్‌లు గంజాయికి అలవాటు పడి గత కొంత కాలంగా గంజాయి సేవిస్తున్నారు. డబ్బులు లేకపోవడంతో ఆంధ్రా ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తుల వద్ద గంజాయి కొనుగోలు చేసి కొంత సేవించి మిగిలిన దానిని ప్యాకెట్లుగా చేసి ఒక్కొక్క ప్యాకెట్‌ను రూ. 500 చొప్పున విక్రయిస్తున్నారు. అదే విధంగా గత వారం రోజుల నుండి దాచేపల్లి నుండి గంజాయి కొనుగోలు చేసి కొంత సేవించి మిగిలిన దానిని ప్యాకెట్లుగా తయారు చేసి అమ్మేందుకు స్కూటీ మీద వెళ్తుండగా బుధవారం హుజూర్‌నగర్ రోడ్డులోని ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద వారిని పట్టుకుని గంజాయి, స్కూటీని సీజ్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్ చేసినట్లు తెలిపారు.

# అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణా శిబిరం

*మర్రిగూడ, డిసెంబర్ 20 ప్రభాతవార్త*

మండలంలోని అంగన్‌వాడీ టీచర్లకు ఎన్నికల ప్రక్రియ విధి విధానాలపై బుధవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక మోడల్ స్కూల్‌లో అసెంబ్లీ లెవల్ మాస్టర్ ట్రైనర్ జి. శ్రీనివాస్, తహసీల్దార్ బి. శ్రీనివాస్, జి. శ్రీను, డిప్యూటీ తహసీల్దార్ తారకరామన్‌లు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓటర్ల మార్పులు, చేర్పులు, నూతన ఓటర్ల నమోదు విధానాన్ని 2024 సంవత్సరానికి గాను సింపుల్ సమ్మరీ రివిజన్ పద్ధతులను అంగన్‌వాడీ టీచర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్‌వాడీ టీచర్లు కె. రజిత, శోభ, సువర్ణ, జె. శ్రీలక్ష్మి, రమాదేవి, విఘ్నేశ్వరిలతో పాటు 30 మంది అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.






# కేంద్ర ప్రభుత్వ పథకాలకు ధరఖాస్తులు చేసుకోవాలి

*నడిగూడెం, డిసెంబర్ 20 ప్రభాతవార్త*



మండలంలోని వేణుగోపాలపురం గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర బుధవారం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు నడిగూడెం బ్రాంచ్ ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. బ్యాంకు మేనేజర్ వీరన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలకు అర్హులైన వారు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. మండల బిజెపి అధ్యక్షుడు దున్నా సతీష్ మాట్లాడుతూ విశ్వకర్మ యోజన పథకానికి అర్హులైన లబ్దిదారులంతా ధరఖాస్తులు చేసుకుని ఆర్థిక స్వావలంభన పొందాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ఉపాధ్యక్షుడు ఎస్‌కె లతీఫ్, నాయకులు పరబ్రహ్మాచారి, వెంకన్న, శ్రీను, ఆనంద్, సాయికుమార్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# వినియోగదారులు కన్స్యూమర్ గ్రీవెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

*కోదాడ రూరల్, డిసెంబర్ 20 ప్రభాతవార్త*

నేడు పట్టణంలోని 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌లోని కోదాడ రూరల్ సెక్షన్ ఆఫీస్ నందు కన్స్యూమర్ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కోదాడ రూరల్ ఏఈ ఆర్. శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరెంట్ వినియోగదారులు, రైతులు వారి సమస్యలను నేరుగా రూరల్ సెక్షన్ ఆఫీస్‌లో ఉదయం 8 గంటల నుండి మద్యాహ్నం 12 గంటల వరకు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి సూర్యాపేట సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్, హుజూర్‌నగర్ డిఇలు హాజరవుతారన్నారు. అదే విధంగా కోదాడ టౌన్ సెక్షన్ ఆఫీస్‌లో కూడా గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు టౌన్ ఏఈ తెలిపారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

*మునగాల, డిసెంబర్ 20 ప్రభాతవార్త*

మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ చట్టాలపై అవగాహన కలిగా ఉండాలని మహిళా సాధికారత కేంద్రం డిస్ట్రిక్టు మిషన్ కోఆర్డినేటర్ చైతన్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రాళ్లబావి బజారులోని అంగన్ వాడీ కేంద్రం -4లో మహిళలు, యువతకు అవగాహస సదస్సు నిర్వహించారు. మహిళల హెల్ప్‌లైన్ నెంబర్లు సుకన్య సమృద్ధి యోజన, ప్రధాన మంత్రి మాతృ వందన యోజన, పిసిపిఎన్‌డిటి యాక్టు, పని ప్రదేశంలో లైంగిక వేధింపులు, రుతుక్రమ పరిశుభ్రత నిర్వహణతో పాటు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్టు కుక్కడపు వినోద్, అంగన్‌వాడీ టీచర్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.



## కిరాణ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

<u>హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 20:</u>



హాలియా మున్సిపాలిటీ ది కిరాణ, మర్చంట్స్ వ్యాపార అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని బుధవారం వేములవాడ అర్యవైశ్య సత్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగి అసోసియేషన్ అధ్యక్షులుగా చిట్టిపోలు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మంచుకొండ వెంకటేశ్వర్లు, కోశాధికారిగా వీరమళ్ల రవి, కార్యనిర్వాహక అధ్యక్షులుగా తేలపోలు శేఖర్, మంచుకొండ ప్రభాకర్, ఉపాధ్యాక్షులుగా కొండూరు వెంకటేశ్వర్లు, బూరుగు కుమార్, కంచకూరి శరత్‌లను ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

<u>చండూరు,20డిసెంబర్,ప్రభాతవార్త:</u>



మున్సిపాలిటీలోని గౌడ నిరుపేద కుటుంబానికి చెందిన చంద్రయ్య గత వారం అనారోగ్యంతో మరణించాడు. చండూరు గౌడసంఘం తరుపున బుధవారం మృతుడి కుటుంబానికి 25వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అంతేకాకుండా భవిష్యత్తులో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చండూరు గౌడ సంఘం అధ్యక్షుడు భీమనపల్లి శేఖర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి మొగుదాల శేఖర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు పందుల సత్యంగౌడ్, బెల్లంకొండ శేఖర్ గౌడ్, మొగుదాల పెద్ద దశరథగౌడ్, కోశాధికారి రమేష్‌గౌడ్, కమిటి సభ్యులు పందుల వెంకన్నగౌడ్, మొగుదాల చిన్న దశరథగౌడ్, చనగాని శేఖర్‌గౌడ్, అనంతుల సత్యనారాయణ, బొమ్మగాని కిరణ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత బస్సు ప్రయాణాన్ని హేతుబద్ధంగా సవరించాలి

<u>సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 20 ప్రభాతవార్త</u>



మహిళలకు ఉచిత ప్రయాణాన్ని హేతుబద్ధంగా సవరించాలని ధర్మ సమాజ్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ కొప్పు సంజీవ మాట్లాడుతూ డిసెంబర్ 9న ప్రకటించిన ఉచత బస్సు ప్రయాణాన్ని సవరించాలన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన పేద ప్రజలకు మాత్రమే అవకాశం కల్పించాలని, దీని వల్ల ధనవంతులైన మహిళల ఉచిత ప్రయాణాన్ని నియంత్రిచవచ్చున్నారు. దీంతో ఆర్టీకి కొంత ఆదాయం రావడంతో పాటు ఆర్టీసి నష్టాలను పూడ్చుడం జరుగుతుందన్నారు. అ మేరకు ఈ కార్యక్రమంలో మండల నాయకులు సాయి కుమార్, సందీప్, హరి, కిరణ్, నరహరి, స్వామి, సిద్ధు, శ్రావణ్, లింగస్వామి, వినోద్, శ్రీను, సంజీవ, రాకేష్, శ్రీకాంత్, సాయి, నర్సింహా, తరుణ్, నగేష్, గణేష్, శాంతి కుమార్ తదితరులున్నారు.

## ఉపకార వేతనాలకు ధరఖాస్తులు

<u>నడిగూడెం, డిసెంబర్ 20 ప్రభాతవార్త</u>

2023-24 విద్యా సంవత్సరానికి గాను జిల్లాలోని ప్రైవేట్, ప్రభుత్వ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న అర్హులైన ఎస్సీ విద్యార్థులకు పోస్టుమెట్రిక్ ఉపకార వేతనాల మంజూరుకు ఈ నెల 31 వరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. కళాశాలల్లో వివిధ కోర్సులు చదువు తున్న ఎస్సీ విద్యార్థులు మాత్రమే ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. పెండింగ్ లో ఉన్న హార్డ్ కాపీలను ఈ నెల 23లోగా జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో అందజేయాలని కోరారు. ఉపకార వేతనాలకు మాత్రం ధరఖాస్తులు ఈ నెల 31 వరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలన్నారు.

## చండూరుకు చేరిన భారత్ సంకల్పయాత్ర

<u>చండూరు,20డిసెంబర్,ప్రభాతవార్త:</u>



వికసిత భారత్ సంకల్ప యాత్రను దేశంలోని అన్ని జిల్లాలు, మండలాల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రచార రథం గొల్లగూడెం గ్రామానికి బుధవారం చేరుకుంది. ఈ సందర్భంగా ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ సయ్యద్ నబి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు ,ఆయుష్మాన్ భారత్ , వ్యవసాయ ఆరోగ్య శిభిరంలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాపిడి రాములు, డాక్టర్ లతన్, కార్యదర్శి నర్మద, ఉప సర్పంచ్ రాఘవరాజు ,గ్రామస్తులు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

..ఆర్డీవో

<u>చండూరు,20డిసెంబర్,ప్రభాతవార్త:</u>



క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పట్లను పకడ్బంధీగా చేయాలని ఆర్డీవో దామోదర్ రావు తెలిపారు. ఆయన స్థానికంగా ఆర్డీవో కార్యాలయంలో బుధవారం తహసీల్దార్‌లతో నిర్వహించిన సమావేశంలో మాట్లా డుతూ ప్రభుత్వం అందించే బట్టల పంపిణి, క్రిస్మస్ విందు ఏర్పాట్లను చేయాలన్నారు. క్రిస్టియన్ మత పెద్దల సమన్వయంతో క్రిస్టియన్ పేదలకు సంబందించిన లబ్దిదారుల లిస్టును తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్‌లు రవీందర్‌రెడ్డి, లావణ్య, పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ పది లక్షలకు పెంచడం హర్షణీయం

<u>రామన్నపేట, డిసెంబరు20 ప్రభాతవార్త</u>



నూతన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6గ్యారెటీల హామీల్లో భాగంగా ఆరోగ్యశ్రీ సాయం పది లక్షల రూపాయలకు పెంచడం హర్షణీయమని మండల యూత్ కాంగ్రేస్ నాయకులు మినుముల సందీప్‌కుమార్ అన్నారు. ఇప్పటికే మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పించడంతో పాటు ఆరోగ్యశ్రీ పథకాన్ని కూడా ప్రకటించడం శుభపరిణామని తెలిపారు. బుదవారం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 6 గ్యారెటీల హామీలను అమలు చేయడం ప్రారంభించిదన్నారు. వీటివల్ల పేద ప్రజలందరికీ ఆరోగ్య భద్రత లభిస్తుందని, మిగిలిన గ్యారెంటీ హామీలను త్వరలోనే ప్రభుత్వం అమలు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## జైకేసారంలో పాఠశాల విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం

<u>చౌటుప్పల్, డిసెంబర్ 20 ప్రభాతవార్త</u>



చౌటుప్పల్ మండలం జైకేసాం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచు సైదులు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన 261 మంది విద్యార్థులకు వైద్యాధికారి డా॥జయంత్ ఆద్వర్యంలో వైద్య పరీక్షలను నిర్వహించారు. అనంతరం రూ.1.83 లక్షల విలువతో దివీస్ యాజమాన్యం సమకూర్చిన స్కూల్ బ్యాగులు, సాండిల్స్ తదితరాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆస్పత్రి సిబ్బంది కలీల్, దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జ్ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ తదితరులున్నారు.

## కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

<u>సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 20 ప్రభాతవార్త</u>



సంస్థాన్‌నారాయణపురం మండలంలోని పలు గ్రామాల్లో కల్యాణ లక్ష్మీ పథకం కింద అర్హులైన లబ్దిదారులకు మంజూరు అయిన 65 చెక్కులను ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశం, సింగిల్‌విండో ఛైర్మన్ దోడ యాదిరెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ మమతలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మల్లేపల్లి సునిత ప్రముఖ్‌రెడ్డి, సుర్వి యాదయ్య, ఒగ్గు గణేష్, శైలజ సత్యం, ఎంపిటిసిలు దోటిజంగయ్య, బచ్చునగోని గాలయ్య, గడ్డం రాములమ్మ తదితరులున్నారు.

## నర్సింహులుకు ఉస్మానియా డాక్టరేట్

<u>సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 20 ప్రభాతవార్త</u>



సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలోని టిఎస్.మోడల్ స్కూల్‌లో భౌతిక శాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తున్న ఎం.నర్సింహులుకు డాక్టరేట్ లభించింది. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో భౌతిక శాస్త్ర విభాగంలో అధిపతి ప్రొఫెసర్ ఎం.శ్రీనివాస్ మార్గనిర్ధేశంలో ఫోటో అండ్ థెర్మోలుమినిసెన్స్టడీస్ ఆఫ్ రేర్ యర్త్ డిప్డ్ ఆల్కలైన్ యర్త్ ఆర్థో జెర్మనేట్ పాస్పోర్స్ అనే అంశంపై పరిశోధనకు గాను పిహెచ్‌డి ప్రధానం చేశారు. కాగా నరిసంహులుకు డాక్టరేట్ రావడం పట్ల ప్రిన్సిపల్ ఆశీర్వాదం, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## లచ్చయ్య మృతి పట్ల సంతాపం

<u>నార్కట్‌పల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త</u>



మండలంలోని బాజకుంట గ్రామానికి చెందిన పల్లగొర్ల లచ్చయ్య అనారోగ్యంతో అకాల మరణం చెందగా మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.

# శాశ్వత హక్కుల కోసం మా పోరాటం

**- ఎఐటియుసి సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ముష్కె సమ్మయ్య**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణిలో శాశ్వత హక్కుల కోసమే మేము పోరాటం చేస్తున్నామని సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ముష్కె సమ్మయ్య అన్నారు. బుధవారం యైటింక్లయిన్‌కాలనీలోని ప్రెస్‌భవన్‌లో ఎఐటియుసి నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కులు, సౌకర్యాల కల్పన కోసం ఎంత వరకైనా వెళ్తామని అన్నారు. అలాగే స్వంత ఇంటి పథకం అమలు, అలవెన్సులపై ఇన్‌కంట్యాక్స్ రిఫండ్ ఇప్పించే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ఈ సారి జరిగే ఎన్నికల్లో మన గుర్తింపు సంఘం యూనియన్ ఒక పక్కన, అధికార పార్టీ, అవకాశ వాద యూనియన్‌లు మరో పక్కన పోటీలో ఉన్న విషయాన్ని గుర్తించాలని అన్నారు. ఈ సారి ఎఐటియుసికి అవకాశం కల్పించి, ఆదరించి, ఆశీర్వదించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు కె.రాజారత్నం, జిగురు రవీందర్, అన్నారావు, బుర్ర తిరుపతి, వెంకటేశ్వర్లు, మహేందర్, సంపత్, రాజు, అంజి, విజయ్, పోషన్న, నసీమోద్దిన్ ఖాన్, మహేందర్, ఇమ్రాన్ పాషా తదితరులున్నారు.



## కాగడా గుర్తుకు ఓటువేసి సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్‌ను ఆశీర్వదించండి

పెద్దపల్లి బ్యూరో, ప్రభాతవార్త.



ఈ నెల 27న జరిగే సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో కాగడా గుర్తుకు ఓటు వేసి బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్‌ను గుర్తింపు సంఘంగా ఆశీర్వదించాలని యూనియన్ బిఎంఎస్ రాష్ట్ర సంఘటన కార్యదర్శి జె.రాంమోహన్, యూనియన్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య కార్మికులను కోరారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2వ గనిలో బుధవారం జరిగిన గేట్ మీటింగ్‌లో వారు మాట్లాడారు. 11వ వేజ్‌బోర్డు ఒప్పందం బిఎంఎస్ ఎంతో కీలక పాత్ర పోషించిందని అన్నారు. సిఎంపిఎఫ్ భవిష్యత్‌లో జరిగిన కుంభ కోణంపై విచారణ జరిపించి, భవిష్య నిధిని తిరిగి సిఎంపిఎఫ్ ట్రస్టీకి జమా చేసేందుకు కృషి చేస్తుందని, సిఎంపిఎఫ్ భవిష్యత్ నిధి అవినీతికి తావు లేకుండా ఉండేందుకు డిజిటల్ ఆన్‌లైన్ పద్ధతికి బిఎంఎస్ కృషి ఫలితంగా త్వరలోనే అందుబాటులోకి రానుందని, మెరుగైన సేవలు అందించడానికి నిరంతరం బిఎంఎస్ పోరాటం కార్మికుల పక్షాన చేస్తుందని అన్నారు. సింగరేణి పరిశ్రమలో అవినీతిపై విచారణ సంస్థల ద్వారా విచారణ జరిపించి, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని వారు అన్నారు. కార్యక్రమంలో నాయకులు మంద రమాకాంత్, పులి రాజారెడ్డి, ఆకుల హరిణ్, సాయవేణి సతీష్, వై.సారంగపాణి, మాదాసు రవీందర్, పెంచాల వెంకటస్వామి, బోడకుంట రాజేశం, ఎల్లావుల కోటయ్య, ముస్కుల భాస్కర్ రెడ్డి, పల్లె శ్రీనివాస్, తాట్ల లక్ష్మయ్య, మహత్మ లింగయ్య, పోరండ్ల వెంకటేశం, తుమ్మ గట్టయ్య, గరిక నరసింహులు, ఎల్ల వెంకట్ రెడ్డి, లక్ష్మణ్ తదితరులున్నారు.

## మొక్కు తీర్చుకున్న కాంగ్రెస్ నేత

పెద్దపల్లి బ్యూరో, ప్రభాతవార్త.



రామగుండం అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఘన విజయం సాధించాలని మొక్కుకున్న మొక్కు ఫలించి, రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ఘన విజయం సాధించడంతో కాంగ్రెస్ నాయకులు కటుకం ధనుంజయ్ దంపతులు బుధవారం మొక్కు తీర్చుకున్నారు. స్థానిక రాంమందిర్ ఏరియాలోని కోదండ రామాలయంలో గల అయ్యప్ప స్వామి దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు కటుకం ధనుంజయ్ ప్రియాంక దంపతులు 10,016 టెంకాయలు సమర్పించి మొక్కు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జువ్వాడి వెంకటేశ్వర్ రావు, బొంతల రాజేష్, కల్వ లింగస్వామి, బోయిని మల్లేష్ యాదవ్, బజ్జూ కుమార్, హమీద్, నజీమ్, కారం వినయ్, గడ్డం శ్రీను, బేబీ శ్రీను, రేడియం శ్రీను, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి

తిమ్మాపూర్, ప్రభాతవార్త:

తిమ్మాపూర్ యంపీడిఓ కార్యాలయం ఆవరణలో తహసీల్దార్ కే.కనుకయ్య ఆధ్వర్యంలో బిఎల్‌ఓస్,బిఎల్‌ఓ సూపర్‌వైజర్‌లకు ప్రత్యేక సమ్మరీ రివిజన్ 2024 గురించి ఒక్కరోజు శిక్షణ ఇచ్చినట్లుగా తహసిల్దార్‌తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరు జాబితాలో తమపేరు నమోదూ చేసుకోవాలని,మరణించిన వారిని జాబితా తొలగించాలని తప్పులు లేని ఓటరుజాబితాను తయారు చేయాలని కోరారు బిఎల్‌ఓలకు,బిఎల్‌ఓసూపర్ వైజర్లకు ఓటర్ జాబితా ఫారం 6,7,8 లపై శిక్షణ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో అసెంబ్లీ లెవల్ మాస్టర్ ట్రైనర్స్‌గా టీ.అమరేందర్ రెడ్డి,యం.తిరుపతి రెడ్డి,గిర్దావరన అక్బర్ హుస్సేన్,సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్జీ 2 ఏరియాలో ఉత్తమ గృహాల ఎంపిక

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఆర్జీ 2 యైటింక్లయిన్‌కాలనీలోని ఉత్తమ పర్యావరణ హిత గృహాల పోటీలను పురస్కరించుకొని సింగరేణి ఉద్యోగులు నివసించే గృహాలను, వారు పెంచుకునే మొక్కలను, ఇంటి పరిసరాలు, వాతావరణం, అలంకరించుకున్న విధానాలను ఎంపిక కమిటీ సభ్యులు పరిశీలించారు. గృహ శోభ పోటీలలో ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, వారిలో ఎంపికైన గృహస్థులకు సింగరేణి దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పర్యావరణ అధికారి సురేష్ బాబు, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, డివైపిఎం వేణుగోపాల్ పాల్గొన్నారు.

## మహిళలకు దీపాలంకరణతో కూడిన రంగవల్లుల పోటీలు

పెద్దపల్లి బ్యూరో, ప్రభాతవార్త.

సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక జిఎం కాలనీ క్రీడా మైదానంలో మహిళలకు దీపాలంకరణతో కూడిన రంగవల్లుల ముగ్గుల పోటీలను బుధవారం నిర్వహించారు. మహిళలను ప్రోత్సహించేందుకు మహిళలకు దీపాలంకరణతో కూడిన రంగవల్లుల ముగ్గుల పోటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ పోటీల్లో పాల్గొనే విజేతలైన వారికి ఈ నెల 23న సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో లేడీస్ క్లబ్ సెక్రటరీ చిలక లక్ష్మి శ్రీనివాస్, మమతా, శిరీష, సుజాత, రమ, కవిత, సంక్షేమాధికారి హనుమంత రావు ఉన్నారు.

## కొత్తపల్లిలో టాస్క్‌ఫోర్స్ పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డ ఆరు కేజీల గంజాయి

జమ్మికుంట, ప్రభాత వార్త:



కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో టాస్క్‌ఫోర్స్ పోలీసుల బృందం తనిఖీలలో ఆరు కిలోల గంజాయి పట్టుబడింది. టాస్క్‌ఫోర్స్ సిఐ కె. నాగేశ్వర్ రావు తెలిపిన వివరాల ప్రకారం.. విశ్వసనీయ సమాచారం మేరకు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలో తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానస్పదంగా కనిపించిన మహిళను తనిఖీ చేయగా 243 గ్రాముల గంజాయి పట్టుబడినట్లు ఆయన తెలిపారు. ఆ మహిళను విచారించగా కొత్తపల్లికి చెందిన మరో మహిళ వద్ద నుండి గంజాయిని సేకరించినట్లు ఆమె టాస్క్ ఫోర్స్ పోలీసులకు తెలిపింది. కొత్తపల్లిలోని మహిళా ఇంటికి వెళ్ళి ఆమె ఇంటిలో తనిఖీ చేయగా 6 కిలోల పైన గంజాయి లభ్యమైందని తెలిపారు. ఈ ఇద్దరు మహిళలను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు వారు తెలిపారు. దొరికిన గంజాయి విలువ సుమారు రూ. ఒక లక్ష 75వేలు ఉంటుందని టాస్క్ ఫోర్స్ ఎక్సైజ్ సిఐ కె. నాగేశ్వర్ రావు తెలిపారు. మహిళలను అదుపులోకి తీసుకుని పట్టుబడ్డ ఆరు కేజీల 366 గ్రాముల గంజాయి, వారి సెల్‌ఫోన్ల ను స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీలలో ఎస్ఐ ఎన్. శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ సయ్యద్ మోసిన్, కానిస్టేబుల్స్ కుమార్, కమలాకర్, కాసింబి, ఎక్సైజ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత.. కేసు నమోదు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలోని చల్లూరు, కోర్కల్ గ్రామాల మానేరు వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా పై గ్రామాల నుండి మూడు ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తుండగా సమాచారం అందుకున్న పోలీసులు పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించగా ఇసుక యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఆసిఫ్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్రగాయాలు

ధర్మపురి, ప్రభాతవార్త :



ధర్మపురి మండల కేంద్రంలో జాతీయ రహదారిపై అంబేద్కర్ కూడలి వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నరేంద్ర గంగాధర్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి.స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.గంగాధర్ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా,వెనుక వైపు నుండి ఆటో ట్రాలీ ఢీకొట్టడంతో వాహనంపై నుండి కింద పడిపోగా తలకు తీవ్ర గాయాలయ్యాయి.స్థానికులు గమనించి వెంటనే 108 వాహనానికి సమాచారం ఇవ్వగా,వాహనంలో చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.

# ఎంపిల తీరుకు నిరసనగా నల్లబ్యాడ్జిలతో నిరసన తెలిపిన భారత్ సురక్ష సమితి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



భారత్ సురక్ష సమితి నాయకులు విపక్షాల తీరుపై నిరసనగా తహశీల్ చౌరస్తా వద్ద నల్లబ్యాడ్జిలతో నిరసన తెలిపారు.భారత్ సురక్ష సమితి నాయకులు మాట్లాడుతూ దేశాన్ని చిరకాలం పాటు పాలించిన పార్టీ రాజ్యసభ ఛైర్మన్ వ్యవస్థను ఇంత దారుణంగా అవమానించడం సిగ్గుచేటు.విపక్ష సభ్యులు తమ ప్రవర్తనతో ప్రజాస్వామ్యాన్ని,రాజ్యాంగ వ్యవస్థలను దారుణంగా హేళన చేశారని మండిపడ్డారు.ఈ చర్యతో విపక్ష ఇండియా కూటమి సంస్కారరాహిత్యం అట్టడుగుకు దిగజారిందన్నారు.ప్రజాస్వామిక విలువల పరిరక్షకుడినని చెప్పుకునే రాహుల్ తీరు ప్రజాస్వామ్యానికి ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజలకు,దేశానికి సిగ్గుచేటంటూ అని ఆక్షేపించారు.భారత్ ఉప రాష్ట్రపతి,రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్ఖడ్‌ను అవమానించిన తృణమూల్ కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడిపై చర్యలు తీసుకోవాలని భారత్ సురక్ష సమితి సభ్యులు డిమాండ్ చేశారు.తృణమూల్ ఎంపి ఉపరాష్ట్రపతిని అవమానించడాన్ని నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతు న్నామని అన్నారు. రాజ్యసభలో ఎంపిలు అనుచితంగా ప్రవర్తించడం వల్లే రాజ్యసభ నుండి సస్పెండ్ చేశారన్నారు.రాజ్యసభ ఛైర్మన్ ఆదేశాలను పాటించకుండా ఉపరాష్ట్రపతి నడిచే తీరును అపహాస్యం చేస్తూ బాధ్యతగల ఎంపి అవమానించడం ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కడమేనని అన్నారు. పార్లమెంటుపై,ప్రజాస్వామ్యంపై గౌరవం లేని ఎంపిలను శాశ్వతంగా అనర్హులుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాక్షులు మాజీ కౌన్సిలర్ ఎసిఎస్ రాజు,గాధాను భూమయ్య,బశెట్టి దుబ్బరాజం, నారేందుల శ్రీనివాస్,వేముల పోచమల్లు,ఎడమల వెంకన్న,వేముల దేవరాజం,కస్తూరి లక్ష్మారెడ్డి, బొండుకురి శ్రీనివాస్, సంపత్‌రావు,కొత్తకొండ బాలన్న,భోగ దేవన్న,సిరిపురం గంగారాం, నరేంద్ర,శీల గంగారాం,తదితరులు పాల్గొన్నారు.

## మహిళకు శస్త్ర చికిత్స నిమిత్తం రక్తదానం చేసిన యువకుడు

మల్యాల, ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణానికి చెందిన నక్క లక్ష్మి అనే మహిళ గర్భసంచి ఆపరేషన్ నిమిత్తం జగిత్యాలలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేరగా వైద్యులు ఓ పాజిటివ్ రక్తం అత్యవసరమని తెలుపడంతో కుటుంబ సభ్యులు మల్యాల మండల చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షులు దూడం రామాంజనేయులును సంప్రదించారు. ఈ మేరకు ఆయన మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన బాలేరాజు అనే యువకుడిని రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరడంతో స్పందించిన బాలేరాజు జగిత్యాల ఆసుపత్రికి వెళ్ళి మహిళకు రక్తదానం చేసి ఆదుకున్నట్లు రామాంజనేయులు తెలిపారు.

## ఎన్పీడీసిఎల్ సిఎండిని కలిసిన ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్

మల్యాల, ప్రభాత వార్త:



నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎన్పీడీసిఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డిని బుధవారం తెలంగాణ స్టేట్ ఇన్డిపెండెట్ ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధ కంపెనీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ విద్యుత్ భవన్ లో సిఎండిని మర్యాదపూర్వకంగా కలిసి కంపెనీ పరిధిలోని ఉన్న పలు సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గాండ్ల ఆంజనేయులు, కార్యదర్శి ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట రాజు, వరంగల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్, పూర్ణచారి, కోశాధికారి రాజు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షుని పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన పునగుర్తి మధునయ్య ఇటీవల కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతుండగా, ఆయనను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ బుధవారం పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట నాయకులు అజోజు అశోక్, బైరి రాజు, అడవి శ్రీరాంపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు వీరగోని అంజి గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్కం ప్రభాకర్, తోడేటి శశి కుమార్ తదితరులున్నారు.

## బిఎల్ఓ లకు అవగాహన సదస్సు

**- 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు నమోదు చేసుకోవాలి - ఆర్డివో**

ఓదెల, ప్రభాత వార్త:



18 సంవత్సరాలు నిండిన వారు ఓటు నమోదు చేసుకోవాలని ఆర్డివో సిహెచ్ మధు మోహన్ తెలిపారు. ఓదెల మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో బిఎల్ఓలకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఆర్డివో సిహెచ్ మధు మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా 1 జనవరి 2024 వరకు 18 సంవత్సరాముల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కొరకు ఓటు నమోదు చేసుకోవాలని, పెళ్ళి అయిన వారి ఓటు ట్రాన్స్ ఫర్ చేయబడునని, మరణించిన వారి పేరును ఓటర్ లిస్టులో నుండి తొలగించబడతాయని, ఓటు హక్కుకు ఉన్న ప్రాముఖ్యతను అలాగే ఓటు నమోదు చేసుకుని దానిపై బిఎల్ఓలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి. యాకన్న, పెద్దపల్లి తహశీల్దార్ రాజ్ కుమార్, ఇంచార్జీలుగా డిప్యూటి తహశీల్దార్ లు ధీరజ్, రాములు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేందర్, సీనియర్ అసిస్టెంట్ వైశాలి, సిబ్బంది, బిఎల్ఓ లు పాల్గొన్నారు.

## అక్రమ లే అవుట్ తొలగింపు

ఓదెల,ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని కనగర్తి గ్రామ పరిధిలోని వ్యవసాయ భూమి సర్వే నెంబర్ 24/ఏ లో అక్రమ లే అవుట్ వెలిసింది. కనగర్తి గ్రామ పంచాయితీ కార్యదర్శి ముత్యాల సందీప్ గ్రామపంచాయతీ కార్యాలయ సిబ్బందితో కలిసి అక్రమ లే అవుట్ కు చేరుకుని ప్లాటుగా విభజించిన సరిహద్దు రాళ్ళను తొలగించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి సందీప్ మాట్లాడుతూ... జీవో ఎంఎస్ నెంబర్ 67 పిఆర్ అండ్ ఆర్డి సెక్షన్ 114ను ఉల్లంఘించినందువల్ల సరిహద్దు రాళ్ళను తొలగించామని అన్నారు. నూతన లే అవుట్ అదే విధంగా నూతన భవన నిర్మాణాలకు జీవోఎంఎస్ నెం: 67, గ్రామ పంచాయతీ చట్టం 2018 ఇతర నిబంధన ప్రకారం ముందుగా అనుమతి పొందాలని సూచించారు.



## అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించిన బిజెపి నాయకులు

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి మండల కేంద్రంలో జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన అంబేద్కర్ కూడలి వద్ద తరచుగా ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ,ప్రమాదాల నియంత్రణ కోసం అధికారులు పట్టించుకోవడం లేదని పేర్కొంటూ,ఇకనైనా అధికారులు స్పందించాలని స్థానిక బిజెపి నాయకులు బుధవారం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు.సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ కూడలి వద్ద స్పీడ్ బ్రేకర్లు,సిగ్నల్ స్టిక్స్ ఏర్పాటు చేయాలని,అధికారులకు చాలాసార్లు విజ్ఞప్తి చేశామని అయినప్పటికీ వారు స్పందించడం లేదని ఆరోపించారు. అధికారులు,ప్రజాప్రతినిధులు దీనిపై స్పందించకపోవడంతో అంబేద్కర్‌కు వినతిపత్రం అందించామని,ఇకనైనా స్పందించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బెజ్జారపు లవన్,సంగెపు గంగారాం,పిల్లి శ్రీనివాస్,మద్రిపెల్లి సత్యం,ఆకుల శ్రీనివాస్,గాజు భాస్కర్,వల్లెర్ల సురేందర్,పానుగంటి రవి,శ్రీనివాస్,సత్యనారాయణ,రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే, జివిఆర్

మానకొండూర్, ప్రభాతవార్త



మండల పరిధిలోని శ్రీనివాస్‌నగర్ మాజీ సర్పంచ్ ఎరుకల భాగ్యశ్రీనివాస్‌గౌడ్ కూతురు తేజస్వినిరాకేష్‌గౌడ్ వివాహం కేవీఆర్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం జరుగగా, వివాహ వేడుకల్లో కరీంనగర్ మాజీ ఎంపీ వినోద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవా సతీష్‌రెడ్డి, ఎఎసిఎస్ చైర్మన్ ముద్దసాని ప్రదీప్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ నాయకులు శాతరాజు యాదగిరి, నెల్లి శంకర్, పిండి సందీప్, సిరిశెట్టి రాజేందర్, నరసింహారెడ్డి, ధర్మేందర్, లింగమూర్తి నాయకులు పాల్గొన్నారు.

## ఎగువ మానేరు ఎడమ కాలువ నీరు విడుదల

గంభీరావుపేట, ప్రభాతవార్త:

రబీ సీజన్ సాగునీటికై గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టు ఎడమ కాలువ నీటిని బుధవారం ఇరిగేషన్ అధికారులు విడుదల చేశారు. ప్రాజెక్టు పరిధిలో ప్రధానంగా కుడి, ఎడమ కాలువలుండగా మొదట ఎడమ కాలువ నీటిని విడుదల చేశారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఇఇ అమరేందర్, డీఇ నర్సింగ్, గ్రామ సర్పంచ్ ఎడబోయిన రాజులతో పాటు పలువురు ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# నల్లగొండ పట్టణంలో ఘనంగా ప్రతీక్‌రెడ్డి వర్ధంతి

వెల్లువలా తరలివచ్చి రక్తదానం చేసిన పార్టీ శ్రేణులు, అభిమానులు

పలు కార్యక్రమాలలో పాల్గొన్న మంత్రి అల్లుడు ప్రణవ్‌రెడ్డి

నల్లగొండ అర్బన్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:





రాష్ట్ర రోడ్డు, భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తనయుడు ప్రతీక్‌రెడ్డి 12వ వర్ధంతిని బుధవారం నల్లగొండ పట్టణంలో ఘనంగా నిర్వహించారు.మంత్రి నివాసంతో పాటు కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగారక్త దానం నిర్వహించారు. కళాశాలలో నూతనంగా నిర్మించిన కాన్ఫరెన్స్ హాల్‌ను ఎంజియు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గోపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు, పోటీ పరీక్షలకు సంబంధించి మెటీరియల్ ప్రతి ఫౌండేషన్ చైర్మన్ గోనరెడ్డి ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేశారు. కళాశాలలో నిర్వహించిన ఉచిత రక్తదాన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు వెల్లువలా తరలివచ్చారు. నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్‌రెడ్డితో పాటు పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు రక్తదానం చేశారు. 260 మందికి పైగా రక్తదానం చేశారు. జిల్లా కేంద్ర ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా మరియమాత చర్చిలో ప్రతీక్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనాధాశ్రమాలలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ప్రతీక్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా నిర్వహించిన పలు కార్యక్రమాలలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అల్లుడు ప్రణవ్‌రెడ్డి నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్‌రెడ్డి, ప్రతి ఫౌండేషన్ చైర్మన్ ఎం.వి. గోనరెడ్డి, నల్లగొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్,కాంగ్రెస్‌పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, నల్లగొండ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, ఎంపిపి మనిమద్ది సుమన్, తిప్పర్తి జెడ్పిటిసి పాశంరామ్‌రెడ్డి, డిసిసిబి డైరక్టర్ పాశం సంపత్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూకూరి రమేష్, కనగల్ మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ గోలి అమరేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు డాక్టర్ ఏసిహెచ్ పుల్లారావు, డాక్టర్ ఎన్సీ రాములు, కౌన్సిలర్లు జూలకంటి శ్రీనివాస్, కరుణాకర్‌రెడ్డి, ఇంతియాజ్, సమీర్, బొజ్జశంకర్, బాబా, బోగరి ఆనంద్, బుర్రి రజిత యాదయ్య, ఇబ్రహీం, నవీన్‌కుమార్, గడిగ హిమబిందు శ్రీనివాస్, ఖయ్యూం బేగ్, చిన్నాల అలివేలు జానయ్య, ప్రదీప్ నాయక్, కాంగ్రెస్ నాయకులు ఇంతియాజ్ హుస్సేన్, మందడి శ్రీనివాస్‌రెడ్డి, ఇంతియాజ్, కంచి మధుసూదన్, బాబా, ఇటికాల శ్రీనివాస్, వంగాల అనిల్‌రెడ్డి, దుబ్బ అశోక్ సుందర్, జూలకంటి సైదిరెడ్డి, గాలి నాగరాజు, ఏదుల్ల శ్రీధర్‌రెడ్డి, మామిడి కార్తీక్, గోలి రవి, పిల్లి రమేష్ యాదవ్, గాలి నాగరాజు, ఏదుల్ల శ్రీధర్‌రెడ్డి,పున్న పవన్‌కుమార్, సర్పంచులు, ఎంపిటిసిలు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్లను నివారించాలి

చిట్యాల, డిసెంబర్ 20, ప్రభాతవార్త:

ప్లాస్టిక్ కవర్లను నివారించి పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని ఏనుగు అమరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని సెయింట్ మేరీస్ హైస్కూల్ నందు క్రిడా భారత ప్రభుత్వ వారి హైదరాబాద్ కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ జాయింట్ డైరక్టర్ ఏనుగు అమరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో క్రిడా శాస్త్రవేత్తలు బాసుదేబ్ సర్కార్, డాక్టర్ కెపి గోపినాథ్, మున్సిపల్ కమీషనర్ రామ్ దుర్గారెడ్డిలు విద్యార్థులకు స్వచ్ఛ భారత్ కార్యక్రమం గురించి పరిసరాల పరిశుభ్రత గురించి వివరిస్తూ ప్రతి ఇంట్లో ప్లాస్టిక్ కవర్లని వాడకుండా బట్ట సంచిని వాడే విధంగా తల్లి దండ్రులు తెలియజేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ గట్టు అలెగ్జాండర్ రెడ్డి, అరబిందో స్కూల్ ప్రిన్సిపల్ మహమ్మద్ జమీరుద్దీన్,



పాఠశాల డైరక్టర్లు బోళ్ల జానకిరామ్‌రెడ్డి, సిలువేరు యాదగిరి, ఏనుగు యాదగిరిరెడ్డి, ఏరుకొండ పద్మ, నర్రా బిక్షంరెడ్డి, అలీమొద్దీన్, హరికృష్ణ, లావణ్య, శోభారాణి, సునీత, అర్చన, పావని, స్వాతి, లక్ష్మి,మరియు శ్రీవాణి తదితరులు ఉన్నారు.

## ఘనంగా కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి వర్ధంతి

రామన్నపేట, డిసెంబరు20 ప్రభాతవార్త



రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కుమారుడైన దివంగత ప్రతీక్‌రెడ్డి 12వ వర్ధంతిని బుధవారం మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక సుభాష్ సెంటర్లో ప్రతీక్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం.డి జమీరుద్దీన్, సర్పంచి గోదాసు శిరీషపృథ్వీరాజ్, డాక్టర్ వీరన్న, ఎం.పి.టీ.సి వనం హర్షిణీచంద్రశేఖర్, ఎం.పి.టీ.సి ఎం.డి రెహాన్, మాజీ సర్పంచి ఆకవరపు మదుబాబు, మాజీ ఎం.పి.టీ.సి సాల్వేరు రోజాలింగం, మినుముల సందీప్‌కుమార్, జెల్లా వెంకటేశం, గొలుసుల ప్రసాద్, పల్లపు రవి, ఎం.డి నాసర్, అజార్, క్రాంతి, మహబూబ్ అలీ, కేశవదాస్ వెంకటేశం పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత ప్రయాణాన్ని హేతుబద్ధంగా సవరించాలి

మర్రిగూడ, డిసెంబర్ 20 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని హేతుబద్ధంగా సవరించాలని కోరుతూ ధర్మసమాజ్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ బి. శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్వై గిరి మాట్లాడుతూ ఉచిత ప్రయాణంలో చాలా అనర్థాలు, ఆర్థిక నష్టాలు ఉన్నాయన్నారు. హేతుబద్ధంగా ఉచిత ప్రయాణాన్ని సవరించాలన్నారు. తెల్లరేషన్ కార్డు కలిగిన పేద మహిళలకు మాత్రమే అవకాశం కల్పించాలన్నారు. దీంతో నెలకు లక్ష రూపాయలు సంపాదించే మహిళా ఉద్యోగస్తుల ఉచిత ప్రయాణాన్ని నియంత్రించవచ్చని, తెల్లరేషన్ కార్డు కలిగి ఇంటిని పోషించే పేద పురుషులకు కూడా ఉచిత ప్రయాణం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం ప్రభావం ఆటో కార్మికులపై పడుతుందని దీంతో ఆటో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. నష్టాన్ని భరించడానికి ఆటో నడిపే కార్మికులకు నెలకు రూ. 3 వేల చొప్పున ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, లక్ష్మణ్, జగన్, బౌద్ధ భిక్షం, గిరి, శివ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ మహాలక్ష్మి పథకాన్ని సవరించాలి

హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 20:



తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథఖ్మా సవరించాలని ధర్మ సమాజ్ పార్టీ అనుముల మండల కన్వీనర్ మామిడి రవి కోరారు. బుధవారం డీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ పిలుపు మేరకు అనుముల మండల తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆటో కార్మికులతో పాటు వాటికి అనుసంధానంగా పని చేసు కుంటూ జీవనం కొనసాగుత్ను లక్షల కుటుంబాలు జీవనోపాధిని కోల్పోతూ ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నాయని, అందుని ఆటో అధారిత కుటుంబాలకు అర్థిఖంగా నష్టానిన కలిగించేలా ఉన్న మహాలక్ష్మి పథకాన్ని సవరించాలని వినతి పత్రంలో మూడు డిమాండ్లతో కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ సైదయ్య , గోవర్ధన్, రమేష్, మండల కమిటీ సభ్యులు లక్ష్మణ్, వంశీ, చింటూ, సాయి, మని, చంటి తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్స్‌లోనే సుఖ ప్రసవం చేసిన 108 సిబ్బంది

మునుగోడు డిసెంబర్ 20 ప్రభాతవార్త



మండలకేంద్రానికి చెందిన కె.గీత(22) పురిటి నొప్పులు రావడంతో మునుగోడు ప్రాథమిక ఆస్పత్రికి బుధ వారం తెల్లవారు జామున 5.45ని.లకు వచ్చారు. అక్కడ ఉన్న ఆస్పత్రి సిబ్బంది ప్రసవం కావడానికి టైం పడుతుందని తక్షణమే గీతను నల్లగొండలోని ప్రభుత్వ ఆస ్పత్రికి వెళ్లమని సిఫారసు చేశారు. 108అంబులెన్స్‌లో తరలిస్తుండగా పురిటినొప్పులు అధికమవడంతో కష్టపడి అంబులెన్స్‌లోనే 108సిబ్బంది చాకచక్యంగా సుఖప్రసవం చేశారు.తల్లి మగబిడ్డ క్షేమంగా ఉన్నారని,తదుపరి వైద్యసేవల నిమిత్తం ఇరువురిని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.ఎలాంటి ఇబ్బంది లేకుండా సుఖప్రసవం చేసిన 108అంబులెన్స్ సిబ్బంది,ఎమర్జన్సీ మెడికల్ టెక్నీషియన్ గుంటి రమేష్,పైలెట్ ఎస్‌కె.మునీర్‌లను కుటుంబసభ్యులు అభినందించారు.

## బిఆర్ఎస్‌కు కౌన్సిలర్ రాజీనామా

చిట్యాల, డిసెంబర్ 20, ప్రభాతవార్త:



చిట్యాల మున్సిపాలిటీకి చెందిన 9వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ బెల్లి సత్తయ్య పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ తన వ్యక్తిగత కారాణాలవల్ల బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. కౌన్సిలర్‌గా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు.

## ఇంటింటికి అయోధ్య అక్షింతలు


నడిగూడెం, డిసెంబర్ 20 ప్రభాతవార్త

ఉత్తరప్రదేశ్ రాష్ట్రం అయోధ్యలో నూతనంగా నిర్మించిన రామమందిర అక్షింతలను మండలంలో ఇంటింటికి అందజేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ముందుగా అక్షింతలు నడిగూడెం చేరుకోగా రామభక్తులు స్థానిక శ్రీ షిర్డిసాయిబాబా మందిరంలో పూజలు నిర్వహించిన అనంతరం మండలంలో పంపిణీ చేస్తున్నారు. ఈ నెల 26న అక్షింతలతో కూడిన కలషాలను ఊరేగించేందుకు ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచారకులు నిర్ణయించారు. అయోధ్యలో రామమందిర నిర్మాణం పూర్తి కావొచ్చింది. వచ్చే జనవరిలో ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ క్రమంలో అక్షింతలు మండలానికి, గ్రామాలకు చేరుకోవడంతో ఇంటింటికి అందజేస్తూ రామమందిర ప్రారంభోత్సవానికి హాజరు కావాలని కోరుతున్నారు.

# ప్రమాదకరంగా ట్రాన్స్ఫార్మర్‌లు, విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం

**ఆలేరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త:**

జాతీయ రహదారి, పోలీస్ స్టేషన్ సమీపంలో కొన్ని ఏళ్లుగా ప్రమాదకరంగా ట్రాన్స్ఫార్మర్‌లు ఉన్న అధికారులకు కనపడలేదా. ఆలేరు పట్టణంలోని పంచాయితీ రాజ్ గేస్ట్ హౌస్, పోలీస్ స్టేషన్, జాతీయ రహదారి లకు అతి దగ్గరలో ప్రమాదకరంగా ఉన్న రెండు ట్రాన్స్ఫార్మర్‌లు ఉన్న సంబంధిత విద్యుత్‌శాఖ అధికారులకు కనపడలేదా. కిందికి ఉండి ప్రమాదకరంగా ఉన్న రెండు ట్రాన్స్ఫార్మర్‌ల కోసం రెండు ఎత్తైన దిమ్మెలను కట్టించి, విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ గత కొన్ని సంవత్సరాలుగా ట్రాన్స్ఫార్మరర్‌లను కట్టించిన దిమ్మెలపై పెట్టకుండా విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పోలీస్ స్టేషన్‌కి అనేక సమస్యలతో వచ్చే ప్రజలు, జాతీయ రహదారి గుండా వెళ్తే వాహనాలతో రద్దీగా ఉండే ప్రదేశంలో ట్రాన్స్ఫార్మర్ చుట్టూ భద్రత కంచే లేకుండా



కిందికి ఉండటంతో ఎక్కువ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. విద్యుత్‌శాఖ అధికారులు నిర్లక్ష్యం చెయ్యకుండా ట్రాన్స్ఫార్మర్‌లను వెంటనే దిమ్మెలపై సరి చేయాలి.

# రాష్ట్రస్థాయి స్పోర్ట్స్‌మీట్‌లో వివిఎం విద్యార్థుల ప్రతిభ

**హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 20 ప్రభాతవార్త**

ఖమ్మం పట్టణంలో డిసెంబర్ 15నుంచి 17వరకు జరిగిన రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ మీట్‌లో హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన విజయ్ విద్యామందిర్ విద్యార్థులు ప్రతిభ ప్రదర్శించి బహుమతులు పొందారు. వాలీబాల్ పోటీలో మొదటి బహుమతి, కబడ్డీ, బాస్కెట్‌బాల్ పోటీల లో 3వ బహుమతి గెలుచు కున్నారు. అలాగే వ్యక్తిగత విభాగంలో 10వ తరగతి విద్యార్థినీ రమ్యశ్రీ లాంగ్‌జంప్‌లో 2వ బహుమతి, అలాగే 100,200 మీటర్ల పరుగుపందేల్లో 2వ బహుమతినిసాధించింది. అలాగే 10వతరగతి చదువుతున్న మరో విద్యార్థి



గోపిచంద్ షాట్‌పుట్ విభాగంలో 2వ బహుమతి సాధిం చారు. బుధవారం పాఠ శాలలో బహు మతులు పొందిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు జి. బాలసుందరి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడల్లో రాణించిన విద్యార్థులకు, ప్రోత్సహించి శిక్షణ ఇచ్చిన పి ఈటీలను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీకాంత్ రెడ్డి, రోజ్ వేరీ, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

**మఠంపల్లి డిసెంబర్ 20 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామిఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బుధవారం ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన సహకార సంఘం డైరెక్టర్లు

**హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 20 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ ప్రాథమిక సహకార సంఘంకు చెందిన 7గురు డైరెక్టర్లు బుధవారం రాష్ట్ర పౌరసరఫరాలు, నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో హైద్రాబాద్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో వైస్ చైర్మన్‌కంచర్ల మధుసూదన్‌రెడ్డి, డైరెక్టర్లు రాయల వెంకటేశ్వర్లు, కందుల పద్మ, మీసాల శ్యాంసుందర్, గోసుల శ్రీను, కటారిశ్రీను, లచ్చీరాంనాయక్ ఉన్నారు.

# పేదలకు, వృద్ధులకు దుప్పట్లు, చీరెలు పంపిణీ

**హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 20 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ పట్టణంలోని శ్రీనగర్‌కాలనీలో గుడ్‌న్యూస్ చర్చి ఆధ్వర్యంలో బుధవారం పేద మహిళలకు, వృద్ధులకు చీరెలు, దుప్పట్లను పాస్టర్ ఉట్కూరి రాజు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ ఉట్కూరి రాజు మాట్లాడుతూ సెమీ క్రిస్మస్ సందర్భంగా ఏసుప్రభువు చూపిన దారిలో భాగంగా పేదలకు చలినుంచి రక్షణ కోసం దుప్పట్లు, అలాగే క్రిస్మస్ పండుగ కోసం మహిళలకు చీరెలు అందజేసినట్లు తెలిపారు. ఏసు చూపిన ప్రేమమయమైన జీవితంతో అందరు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిస్కిల్లా, ఏసుదాసు, సుక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైలు కింద పడి పదోతరగతి విద్యార్థి అత్మహత్య

**మిర్యాలగూడ క్రైం, డిసెంబర్ 20 ప్రభాతవార్త**

రైలు కిందపడి పదోతరగతి విద్యార్థి అత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం మిర్యాలగూడ రైల్వే స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. రైల్వే పోలీసులు తెలిసిన వివరాల ప్రకారం. వరంగల్ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామానికి చెందిన గుంటిపల్లి శ్రీనాథ్(16) మిర్యాలగూడ పట్టణంలోని హౌజింగ్‌బోర్డులో గల గిరిజన హాస్టల్‌లో ఉంటూ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్నాడు. కాగా బుధవారం తెల్లవారుజామున రైలు పట్టాలపై మృతదేహం పడి ఉన్న విషయాన్ని గుర్తించిన స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు మృతదేహాన్ని గుర్తించిన రైల్వే పోలీసులు విచారణ చేసి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# ప్రధానోపాధ్యాయులకు సన్మానం

**నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 20 ప్రభాతవార్త**




నేరేడుచర్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గత 2018 జూలైనుండి పాఠశాలలో విశిష్ట సేవలు అందించి ప్రధానోపాధ్యాయుల బదిలీలలో పెంచికల్‌దిన్నెఉన్నత పాఠశాలకు వెళ్లిన ఎల్. శ్రీనివాసరావును బదిలీపై దిర్శించర్ల ఉన్నతపాఠశాల నుండి పాఠశాలకు వచ్చిన ప్రధానోపాధ్యాయులు బట్టు మధును పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎంసి చైర్మన్ చిలకరాజు శ్రీను, హాస్టల్ వార్డెన్‌లు చందులాల్, సైదులు, ఉపాధ్యాయులు వై. నర్స కుమారి, పద్మావతి, సైదులు, రషీద్‌ఖాన్, శౌరి, వెంకటేశ్వరరావు, ప్రభాకర్‌రెడ్డి, అన్నపూర్ణ, నరసింహారావు, మాధవి, రవి, కృష్ణప్రసాద్, కళ్యాణి, కల్పన, స్రవంతి, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సహస్రనామాలతో కుంకుమార్చనలు

**మేళ్ళచెరువు డిసెంబర్ 20 ప్రభాతవార్త**



స్థానిక శ్రీగోదాభూనీళా సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా శ్రీగోదాలక్ష్మి అమ్మవార్లకు సహస్రనామాలతో కుంకుమార్చనలు, స్వామివారికి పంచామృత అభిషకవలు, తిరుప్పావై పాశుర పఠనములు, ప్రవచనములు, సప్తహారతులు, దైవనామస్మరణతో భజనలు, గుడిసేవలు అత్యంతఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాల్లో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, యాతవాకిళ్ల భాను కిరణ్‌శర్మ, నలాన్‌చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవా చార్యులు పెద్ద సంఖ్యలోభక్తులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌పై గ్రామస్తులు పిర్యాదు

**మోతె, డిసెంబర్ 20, ప్రభాతవార్త:**



సర్పంచ్‌పై గ్రామస్తులు పిర్యాదు చేసిన సంఘటన బుధవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. గ్రామంలో సర్పంచ్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడని, గ్రామానికి వచ్చిన నిధులు సక్రమంగా వినియోగించకుండా దుర్వినియోగం చేస్తున్నాడని, గ్రామంలో గల బోరుని రైతుకు అమ్మాడని, స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మించకుండా వదిలేసాడని, వీధిలైట్లు 24 గంటలు వెలుగుతున్న సర్పంచ్ కు చెప్పిన పట్టించుకోవడం లేదన్నారు. గ్రామంలో పాత గ్రామపంచాయితీ వద్ద గల చెట్లను అమ్మగా వచ్చిన డబ్బులు గ్రామపంచాయితీకి లెక్కలు చూపించట్లేదు అని గ్రామస్తులు ఎంపీడీఓకి వినతి అందజేశారు. గ్రామంలో విచారణ చేపట్టి సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జి. రమేష్, గోపయ్య, కేసుధాకర్‌రెడ్డి, రాములు, వెంకట్‌రెడ్డి, సంజీవ, వెంకన్న, కాసీం తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శి అవినీతిపై విచారణ చేపట్టాలని డిఎల్‌పిఓకు వినతి

మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 20 ప్రభాతవార్త

సర్పంచ్, ఉపసర్పంచ్‌లతో కుమ్మక్కై పంచాయతీ నిధులు 20లక్షలు స్వాహా చేయడమే కాక, ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించి, పట్టా చేసుకొని అమ్మి సొమ్ము చేసుకున్న గత పంచాయతీ కార్యదర్శిపై పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలంటూ వార్డు సభ్యురాలు, తమ నాలుగు నెలల జీతం స్వాహా చేశారంటూ పంచాయతీ సిబ్బంది డివిజన్ పంచాయతీ అధికారి ప్రతాప్‌నాయక్‌కు పిర్యాదు చేసిన సంఘటన మిర్యాలగూడ మండలం అవంతీపురంలో చోటు చేసుకుంది. రికార్డులను డిఎల్‌పిఓకు 9వ వార్డు సభ్యురాలైన చల్ల ధర్మపతి గత అవినీతి అక్రమాలపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ 2020 నుండి 2022 వరకు పనిచేసిన మదన్‌మోహన్ సర్పంచ్, ఉపసర్పంచ్‌లతో కుమ్మక్కై ఎలాంటి పనులు చేయకుండానే 20లక్షల రూపాయలు చేశారని అరోపించారు. ఈ విషయమై గతంలోనే ఫిర్యాదు చేయడంతో క్షేత్రస్థాయి విచారణ జరిపి 20లక్షల పక్కదారిపై పట్టినట్లు, వాటిని వారి వద్ద నుండి రికవరీ చేయడంతో పాటు శాఖపరమైన చర్యలు తీసుకోవాలంటూ నివేదిక ఇచ్చినప్పటికీ ఎలాంటి



చర్యలు తీసుకోలేదన్నారు. ఇదే అవినీతి, అక్రమాలపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.




# 327 విద్యుత్ యూనియన్ అధ్యక్షునిగా బాబునాయక్

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 20 ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ కార్మిక యూనియన్ ఐఎన్‌టియుసి అనుబంధ 327 విద్యుత్ యూనియన్ డివిజన్ అధ్యక్షునిగా బాణోతు బాబునాయక్ ఎన్నికయ్యారు. హుజూర్‌నగర్‌లో మంగళవారం నియోజకవర్గ 327 అనుబంధ జూనియర్ లైన్‌మెన్‌ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతన అధ్యక్షునిగా బాణోతు బాబునాయక్‌ను ఆ యూనియన్ జూనియర్ లైన్‌మెన్‌లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే హుజూర్‌నగర్ డివిజన్ సెక్షన్ లీడర్లను ఎన్నుకోవడంజరిగింది. హుజూర్‌నగర్ సెక్షన్‌కు బరిగెల మట్టపల్లి, గరిడేపల్లి సెక్షన్‌కు బచ్చలకూరి వెంకటేశ్వర్లు, నేరేడుచర్ల సెక్షన్‌కు సైదులు, పాలకీడు సుధీర్, మఠంపల్లి సాముల సుధాకర్‌రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎని న్నికైన నాయకులను పలువురు అభినందించారు.

# గిడ్డంగుల ధాన్యం నిల్వలపై అవగాహన

మిర్యాలగూడ, డిసెంబర్ 20 ప్రభాతవార్త



రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని మార్కెట్లో తక్కువ ధరకు విక్రయించకుండా ప్రభుత్వరంగ గిడ్డంగులలో నిల్వ చేస్తే అధిక ధర ఉన్నప్పుడు విక్రహించుకోవచ్చని ఐసిఎం కార్యక్రమాల అధికారి శ్యామ్‌కుమార్ అన్నారు. సహకార పరపతి సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో అయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను తొందరపడి తక్కువ ధరలకు విక్రయించకుండా పాక్స్, వ్యవసాయ మార్కెట్ గిడ్డంగులలో నిర్ణిత రుసుముతో తమ వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ చేసి, తక్కువ వడ్డీతో 75శాతం రుణం పొందే సౌకర్యం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ బంటు శ్రీనివాస్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ రాంబాయి, వైస్‌చైర్మన్ పత్తిపాటి వెంకటేశ్వర్లు(విటి), సిఈఓలు మచ్చ లచ్చయ్య, వెంకట్‌రెడ్డి, ఏసి నర్సయ్య, వెంకట్‌రెడ్డి, సైదులు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌సి వర్గీకరణ బిల్లును వెంటనే ప్రవేశపెట్టాలి: రామంజి సైదులుమాదిగ

మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 20 ప్రభాతవార్త



ఎస్సి ఉప కులాలకు జనాభా ప్రాతిపదికన విద్యా, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించే ఎస్సి వర్గీకరణ బిల్లును ప్రస్తుత శీతాకాలం పార్లమెంట్ సమావేశంలో వెంటనే ప్రవేశపెట్టాలని ఎంఆర్‌పిఎస్‌టిఎస్ నల్లగొండ ఇంచార్జి రామంజి సైదులుమాదిగ అన్నారు. బుధవారం మిర్యాలగూడ నియోజకవర్గ సంఘం ముఖ్యకార్యకర్తల సమావేశంలో అయన మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ కొరకు సంఘం జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య అధ్వర్యంలో సంఘటితంగా ఐక్య ఉద్యమాలు చేపట్టాలన్నారు. దీని కొరకు సంఘం అనుబంధ కమిటీలను పటిష్టపరిచి ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్లాలన్నారు. అనంతరం సంఘం మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జిగా, అడవిదేవులపల్లి అధ్యక్షులు బొజ్జ అనోక్‌ను నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర బాధ్యులు నూకపంగ కాశయ్య, కందుల పెద్ద సైదులు, జిల్లా నాయకులు కలకొండ సత్యం, నాయకులు అందుగుల లక్ష్మణ్, ఇంద్రపల్లి శ్రీనివాస్, కిరణ్, పౌల్, సైదులు, రంజిత్, నగేష్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్ధాలకు యువత దూరంగా ఉండాలి

హుజూర్‌నగర్‌రూరల డిసెంబర్ 20 ప్రభాతవార్త



యువత మత్తు పదార్ధాలకు, మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా దూరంగా ఉండాలని కోదాడ డిఎస్పీ ప్రకాష్ అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో సరి ్కల్‌పరిధిలోని 5 పోలీస్‌స్టేషన్లపరిధిలో గంజాయి అక్రమరవాణా, గంజాయి వినియోగించేవారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. మత్తుపదార్ధాలకు అలవాటుపడి యువత చెడు మార్గాలలో వెళ్లకుండా ఉండాలని, చదువు, ఉద్యోగాలపై దృష్టిపెట్టి జీవితంలో సెటిల్ అవడానికి ప్రయత్నించాలనికోరారు. మత్తు పదార్ధాల వినియోగం, అక్రమ రవాణా సంబంధిత నేరాలకు పాల్పడిన వారిపై ప్రత్యేక నిఘా ఉంచి వారిపై కఠినచర్యలు తీసుకోనున్నట్లు డిఎస్పీ హెచ ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐ రామలింగారెడ్డి, ఎస్‌ఐలు హరిక ృష్ణ, వె ంకటరెడ్డి, బ ాలకృష్ణ, పరమేష్, లింగయ ్య, సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.


# ఐదు నెలలు కావస్తున్నా మంజూరు కానీ వీఆర్‌వోల వేతనాలు

రాజాపేట ప్రభాతవార్త:

ప్రమోషన్ అనంతరం వీఆర్వోలు వేతనాలు మంజూరి కాలేదని ఐదు నెలలుగా తాము అనేక ఇబ్బందులు పడుతున్నామని, ప్రభుత్వం వెంటనే బకాయి వేత్తనాలు పూర్తిగా చెల్లించాలని మూల పెంటయ్య కోరారు. బుధవారం ఆయన రాజాపేటలో విలేకరులతో మాట్లాడారు.

# అర్హులందరిని ఓటర్లుగా నమోదు చేయాలి: జవహర్‌లాల్

మిర్యాలగూడ, డిసెంబర్ 20 ప్రభాతవార్త



వయోజనులైన వారందరినీ ఓటర్లుగా నమోదు చేయడంతో పాటు తప్పులేని పారదర్శక ఓటర్ జాబితా తయారీకి అందరూ సహకరించాలని సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి భాణావత్ జవహర్‌లాల్ అన్నారు. స్థానిక రైతువేదికలో నిర్వహించన దామరచర్ల మండలస్థాయి బూత్‌స్థాయి అధికారులు, పర్యవేక్షకుల సమావేశంలో అయన మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గనిర్దేశాల మేరకు 01 జనవరి 2024 నాటికి 18 ఏళ్లు నిండిన వారందరి నుండి నిర్మిత నమూనాలో అఫ్‌లైన్/అన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించాలన్నారు. అదే విధంగా ఫారం-7,8,8ఏ ద్వారా దరఖాస్తుల స్వీకరణ, అనర్హుల తొలగింపు తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమం ద్వారా నిర్దేశిత యాప్ వినియోగంపై మాస్టర్ ట్రైనీలు గుడిపాటి కోటయ్యాయాదవ్, ధీరావత్ బాలు, జనార్ధన్, గోవర్ధన్‌రెడ్డి, సైదిరెడ్డిలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ ఖాదర్, పర్యవేక్షకులు, కార్యాలయ సిబ్బంది సుధాకర్, సావిత్రి, జాని తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ అధికారులు సమీక్ష విజయంతం

రాజాపేట ప్రభాతవార్త:



జిల్లా విద్యాశాఖ అధికారుల సమీక్ష బుధవారం రాజపేట మండలంలోని రాజపేట దూది వెంకటాపురం పిఎస్, రాజాపేట పిఎస్, రాజాపేట జడ్పీహెచ్‌ఎస్ బాయ్స్, అండ్ గర్ల్స్ పాఠశాలలను సందర్శించి సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు ఏఎమ్ఓ శ్రీనివాస్, ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రీహరి అయ్యంగార్, సీఎంఓ లింగారెడ్డి, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు, సి.ఆర్.పి,ఎస్‌లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాజాపేటలో బూత్ లెవెల్ ఆఫీసర్లకు శిక్షణ

రాజాపేట ప్రభాతవార్త:



ఎలక్టరల్రోల్ 2వ ఎస్ఎస్ఆర్ 2023పై బూత్ లెవల్ ఆఫీసర్(బీఎల్ఓస్) క్టసం శిక్షణ బి.ఎల్ఓలకు బిఎల్ఓ సూప ర్వైజర్‌లకు ఓటర్ అవగా హన సమావేశం బుధవారం రాజాపేట తహసిల్దార్ దామోదర్ జిల్లా నుండి దామోదర్ డిఎంఎల్‌టి అండ్ ఎలెంటిలు శిక్షణ కార్యక్రమం చేపట్టారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బూట్లు, పరీక్షప్యాడ్లు పంపిణీ

మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణంలోని జడ్పీ బాలుర పాఠశాల విద్యార్థులకు గోదావరిఖనికి చెందిన ఎన్ఆర్ఐ బూట్లు, పరీక్షప్యాడ్లు బుధవారం అందించారు. ఎన్ఆర్ఐ పిన్నింటి శ్రావణ్‌రెడ్డి దంపతుల కుమార్తె పుట్టిన రోజు సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రూ.50వేల విలువచేసే బూట్లు, పరీక్షప్యాడ్లు పంపిణీ చేశారు. ఎన్ఆర్ఐ తరపున రవిందర్‌రెడ్డి సరళ, శ్రీనివాస్‌రెడ్డి శారద లు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ప్రయోజకులు కావాలని తరువాత ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు సహకారం అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏమైన అవసరాలు ఉంటే తమను సంప్రదించాలన్నారు. తమ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా బూట్లు, సాక్సులు, పరీక్షప్యాడ్లు అందించినందుకు దాతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంఎస్ కమిటి సభ్యుడు దేవేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు రవికుమార్, డాక్టర్ దొమ్మాటి రవి, శ్రీనివాస్, రాజిరెడ్డి, మహేందర్, సంపత్, శారద, వినీత, ఉమాసుందరి, వీరేష్ తదతరులు పాల్గొన్నారు.



# కాళేశ్వర ముక్తీశ్వరస్వామి దేవాలయం చైర్మన్‌గా మోహన్‌శర్మ

## - అధిష్ఠానం పరిశీలనలో శర్మ పేరు

మంథని - ప్రభాతవార్త



దక్షిణ కాశీగా పేరుగాంచిన త్రివేణి సంగమ తీరంలో ఉన్న శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్‌గా మంథని పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అవధాని మోహన్‌శర్మ పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. గతంలో కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం చేర్మన్‌గా పనిచేసిన మోహన్‌శర్మ ఆసమయంలో గోదావరినది పుష్కరాలు రావటంతో పుష్కరాల్లో భక్తులకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించటంతో పాటు ప్రభుత్వ పరంగా దేవాలయానికి రావల్సిన నిధులను తీసుకవచ్చి అన్నివిధాలుగా దేవాలయాన్ని అభివృద్ధి చేశారు. కాగా ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రావటంతో మంథని ఎమ్మెల్యేగా శ్రీధర్‌బాబు విజయంలో మోహన్‌శర్మ తనదైన శైలీలో మంత్రాంగం నడిపించి శ్రీధర్‌బాబు విజయంలో కీలక భూమికను పోషించారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు అత్యంత సన్నిహితంగా ఉన్న మోహన్‌శర్మను తిరిగి రెండవ సారి కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవాలయం చైర్మన్‌గా కాంగ్రెస్ అదిష్టానం నియమించే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం కాళేశ్వరం దేవస్థానం పాలకమండలి రద్దు కావటంతో ప్రభుత్వం కొత్త పాలక మండలిని నియమించే అవకాశాలు ఉన్నాయి. గతంలో దేవస్థానం చైర్మన్ గా పనిచేసిన అనుభవం ఉన్న మోహన్‌శర్మనే తిరిగి ఆ పదవిలో కాంగ్రెస్ పార్టీ నియమించే అవకాశాలు ఉన్నాయి. ఈ మేరకు మోహన్‌శర్మకు కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ పదవి కోసం కాంగ్రెస్ పార్టీలో కొంతమంది అదిష్టానం వద్దకు తీసుకెళ్లినట్లు తెలుస్తుంది.

# విద్యారంగ సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి

## టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాతూరి మహేందర్

గంభీరావుపేట, ప్రభాతవార్త:

రాష్ట్ర విద్యారంగంలో ఏళ్లుగా పేరుకపోయిన సుదీర్ఘ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాతూరి మహేందర్ డిమాండ్ చేశారు. బుధవారం గంభీరావుపేట మండలంలోని పలు పాఠశాలలను సందర్శించి సమస్యలు సేకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రంలో విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. నూతన నియామకాలు, పదోన్నతులు, బదిలీలు అర్థంతరంగా నిలిచిపోయాయని తెలిపారు. 317 నిర్బంధ బదిలీల బాధిత సమస్యలు, యఫ్ఎల్ఎన్ ఉన్నతి, ఎఫ్ఆర్ఎస్‌లను తొలగించి స్వేచ్ఛగా చదువుచెప్పే అవకాశం కల్పించాలన్నారు. కేజీబీవీ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలన్నారు. గత ప్రభుత్వం అర్భాటంగా ప్రవేశపెట్టిన మన ఊరు-మన బడి పథకాని నీరు కార్చిందని వాపోయారు. సిఎస్ఆర్ గ్రాంట్స్ వెచ్చించి రంగులు మార్చారే తప్ప విద్య అభివృద్ధికి ఏ మాత్రం దోహదపడలేదన్నారు. కేజీ టు పీజీ ఆంగ్ల మాధ్యమం అని గొప్పగా ప్రారంభించిన మండల మాడల్ పాఠశాలల్లో 20 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. తద్వారా విద్యా వ్యవస్థపై పాలకులు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరించారో స్పష్టమవుతుందన్నారు. పాఠశాల విద్యపై ప్రభుత్వం తక్షణమే సమీక్ష నిర్వహించి సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాంనాథ్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి హన్మాండ్లు, కౌన్సిలర్ నరేందర్, మండల శాఖ అధ్యక్షులు ప్రకాష్, కార్యదర్శి బాల్‌రాజు, రాజేందర్, కృష్ణచైతన్య, శ్రీనివాస్, వేణులతో పాటు పలువురు పాల్గొన్నారు.




# నూతన గ్రామ పంచాయతీ భవనం పనులను పరిశీలించిన ఏఈ

రామగిరి-ప్రభాతవార్త



మండలంలోని లొంకకేసారం గ్రామంలో సర్పంచ్ ఎండి.మంజూర్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవనాన్ని బుధవారం ఏఈ రవి కుమార్ పరిశీలించారు. వేగవంతంగా పనులు జరిపి నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం చేయాలని సూచించారు. వారి వెంట ఉప సర్పంచ్ ఒడెలు, వార్డు సభ్యులు ఉన్నారు.

# గీత కార్మికునికి గాయాలు

రామగిరి-ప్రభాతవార్త



మండలంలోని కల్వచర్ల గ్రామ సొసైటికి చెందిన రంగు హనుమంతు గౌడ్ బుధవారం ఉదయం 11 గంటలకి తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడి కుడి కాలు విరిగి ఇతర బాగాలకి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే తోటి గీత కార్మికులు అతన్ని హాస్పిటల్ కు తరలించారు.

# మంథని మున్సిపల్ సమస్యలను పరిష్కరించండి

## - మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందించి ఇనుముల

మంథని - ప్రభాతవార్త



మంథని మున్సిపల్ పరిధిలోని పలు సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుని ప్రజలకు సౌకర్యం కల్పించాలని కోరుతూ బుధవారం డిసిసి అదికార ప్రతినిధి ఇనుముల సతీష్, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు ఆకుల శ్రీనివాస్ మున్సిపల్ కమీషనర్ మల్లికార్జునస్వామికి వినతిపత్రం అందించారు. మున్సిపల్ పరిధిలో ప్రజలు ప్రత్యక్షంగా ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆ వినతిపత్రంలో ప్రస్తావించారు. గతంలో ఉన్న వారి లాగా కాకుండా ప్రజలకు మేలు చేసేవిధంగా చర్యలు ఉండాలని వారు కోరారు.

# మంథనిలో ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణంలోని శ్రీరామనగర్ లోని సియోను చర్చిలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. బుధవారం సియోను ప్రార్థనామందిరం ఆధ్వర్యంలో వాడవాడల తిరుగుతూ క్రిస్మస్ క్యారల్స్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీస్తు జననం ప్రాముఖ్యత గురించి తెలియజేస్తూ కేక్ కట్ చేశారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు ఆజ్మీరా దయారాజ్, మంథని మార్క్, ప్రసన్నకుమార్, మంథని ప్రసాద్, సంఘం పెద్దలు అంకరి కుమార్, జోసెఫ్, అందె రమేష్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తాళం వేసిన ఇంటిలో చోరీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



తాళం వేసిన ఇంటిలో చోరీ జరిగిన సంఘటన గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని గజసింగవరం గ్రామానికి చెందిన దుబ్బాక శంకరయ్య అనారోగ్య నిమిత్తం ఎనిమిది రోజుల క్రితం ఇంటికి తాళం వేసి ఎల్లారెడ్డిపేటకు వెళ్లి, బుధవారం ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటికి వేసిన తాళాలు పగులగొట్టి ఉన్నాయి. గుర్తు తెలియని వ్యక్తులు ఇంటిలోని రెండు గ్రాముల బంగారం, మూడు వేల నగదును ఎత్తుకెళ్లినట్లు గుర్తించి స్థానిక పోలీస్‌స్టేలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు ఎల్లారెడ్డిపేట సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్సై మహేష్‌లు సంఘటన స్థలాన్ని పరిశీలించి డాగ్ స్క్వాడ్ సహాయంతో ఇంటిని పరిశీలించారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు.

# ఎండింగ్ బిల్లుల ఇస్తే పాఠశాల భవనం పూర్తి చేస్తాం



చింతపల్లి ప్రభాతవార్త:
చింతపల్లి మండలం హరిజనపురం గ్రామంచాయితీ ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరి విద్యార్థులకు ఉపయోగకరంగా లేకపోవడంతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం మన ఊరు మన బడి కార్యక్రమం కింద పాఠశాల పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేసిందని స్కూల్ చైర్మన్ చెట్టి పల్లి నాగరాజు తెలిపారు. బిల్లులు సకాలంలో వస్తాయని భావించి శిథిలమైన పాఠశాల భవనాన్ని అదే స్థలంలో భవనంగా నిర్మాణ పనులు చేపట్టినట్లు నాగరాజు తెలిపారు. నిర్మాణంలో భాగంగా దాదాపు సగం పనులు పూర్తి అయ్యాయని, కేవలం రూ.5లక్షల బిల్లు పెడింగ్లో ఉండటంతో పనులు అర్ధాతరంగా నిలిచిపోయినట్లు ఆయన తెలిపారు. నిర్మాణపనుల కోసం తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరిగి, డబ్బులు ఇచ్చినవారినుండి వత్తిడి పెరిగిందని ఆయన అవే దన వ్యక్తం చేశారు. పాఠశాల విద్యా కమిటి చైర్మన్తో కలిసి పనులను చేపట్టగా, అధికారులు సకాలంలో బిల్లులు చెల్లించకుండా జాప్యం చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన ఆరోపించారు. విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి మన మన ఊరు మన బడి కార్యక్రమం కింద చేపట్టిన పాఠశాల భవన నిర్మాణ పనులకు సత్వరం బిల్లులు చెల్లించాలని సకాలంలో చెల్లిస్తేనే వచ్చే విద్యా సంవత్సరం నాటికైనా నూతన భవనాలు విద్యార్థులకు అందుబాటులోకి వస్తాయని, లేదంటే భవనాలు పూర్తి కాక అటు విద్యార్థులు, ఇటు బిల్లులు రాక తాము తీవ్ర ఇబ్బందులకు గురికావడంతో ఖాయం అని అన్నారు. దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ స్పందించి పాఠశాలకు సంబంధించిన బిల్లులను వెంటనే ఇప్పించడానికి తగిన చొరవ చూపాలను నాగారాజు విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్రపతికి స్వాగతం పలికిన ప్రభుత్వ విఫ్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పోచంపల్లి పర్యటనకి విచ్చేసిన సందర్భంగా ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వారికి స్వాగతం పలికి, వారితో కలిసి భూదాన్ పోచంపల్లిలో పర్యటించారు.

## అయ్యప్పస్వామి దేవాలయంలో మహా అన్నదానం

మోత్కూర్ ప్రభాతవార్త:



మండలంలోని ముశిపట్ల గ్రామంలో శ్రీ బుగ్గరామలింగేశ్వర స్వామి గుట్టపై గల అయ్యప్ప స్వామి దేవాలయంలో వద్ద పడిపూజ, మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముశిపట్ల గ్రామ సర్పంచ్ పైళ్ల విజయ నర్సిరెడ్డి, కూతురు రోహిణి, కుమారుడు రోహిత్ రెడ్డి ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది పైగా అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు. ప్రధాన పూజారి ప్రదీప్ శర్మ పడిపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామలింగం గురుస్వామి, మధు గురుస్వామి, విజయ్ గురుస్వామి, శేఖర్ గురుస్వామి, నరసింహా గురుస్వామి, తండ సత్తయ్య, దశరథ, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ సాగు పొలాన్ని సందర్శించిన వ్యవసాయ సైంటిస్టులు

రాజాపేట ప్రభాతవార్త:



జిల్లా స్థాయి తేనెటీగల పెంపకం అవగాహన శిక్షణ అనంతరం రాజాపేటకు చెందిన యువరైతు ఠాకూర్ స్వరం పాల్ సింగ్ వ్యవసాయ క్షేత్రాన్ని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ సైంటిస్టులు సందర్శించారు. గత నాలుగున్నర సంవత్సరాల నుండి రైతు సేంద్రియ పద్ధతిలో మామిడి తోటను నిర్వహించడం, మామిడి తోటతోపాటు అంతర పంటలను సేంద్రీయ విధానాల్లో పండించడం జరుగుతున్న విషయాన్ని పరిశీలించి సైంటిస్టులు రైతు యొక్క అనుభవాలను రైతు చేసేటువంటి విధానాలను అడిగి తెలుసుకున్నారు. అభినందించి, సంతృప్తి వ్యక్తం చేశారు. యువ రైతులు వ్యవసాయం పట్ల మక్కువ చూపడాన్ని ప్రశంసించారు. రైతుకు కావలసినటువంటి సూచనలు సలహాలను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్, విశ్వవిద్యాలయ సైంటిస్టులు డాక్టర్ మల్లారెడ్డి, డాక్టర్ రవీందర్ రెడ్డి, డాక్టర్ సునీత, డాక్టర్ అరుణ, భోనగిరి జిల్లా ఏరువాక కేంద్ర శాస్త్రవేత్తలు డాక్టర్ అనిల్, డాక్టర్ మధు శేఖర్, జిల్లా సహాయక వ్యవసాయ సంచాలకులు డి.పద్మావతి, రాజాపేట వ్యవసాయ శాఖ అధికారి మాధవి, ఏఈఓ నారాయణ, అంజయ్య, ప్రినీత, భవ్యత కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## గీత కార్మికునికి గాయాలు

రామగిరి-ప్రభాతవార్త



మండలంలోని కల్వచర్ల గ్రామ సొసైటికి చెందిన రంగు హనుమంతు గౌడ్ బుధవారం ఉదయం 11 గంటలకి తాటి చెట్టు ఎక్కి కళ్ళు గీస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడి కుడి కాలు విరిగి ఇతర బాగాలకి తీవ్ర గాయాలయ్యాయి.వెంటనే తోటి గీత కార్మికులు అతన్ని హాస్పిటల్ కు తరలించారు.

# యాద్రాద్రి భువనగిరి

## ఘనంగా కమతం రాఘవయ్య

కోదాడ రూరల్, డిసెంబర్ 20 ప్రభాతవార్త



మండల పరిధిలోని తమ్మర గ్రామానికి చెందిన సీనియర్ కామ్రేడ్ కమతం రాఘవయ్య వర్ధంతి వేడుకలను బుధవారం తమ్మర స్టేజి రాఘవయ్య స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి, మున్సిపల్ కౌన్సిలర్ బత్తినేని హనుమంతరావు మాట్లాడుతూ కమతం రాఘవయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించాడని, అదే విధంగా 30 సంవత్సరాలుగా తమ్మర సర్పంచ్గా గ్రామంలో ఎన్నో సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు పోతురాజు సత్యనారాయణ, గొట్టిముక్కల కోటి నారాయణ, కమతం పుల్లయ్య, ఎఐటియుసి నాయకులు జివి రాజు, కోటేశ్వరరావు, సుందరయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి కాంగ్రెస్ టికెట్ చామలకే ఇవ్వాలి

కట్టంగూర్, డిసెంబర్ 20, ప్రభాతవార్త



భువనగిరి కాంగ్రెస్పార్టీ టికెట్ను చామల కిరణ్కుమార్రెడ్డికే ఇవ్వాలని పట్టణ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు కాపుగంటి నరేష్ కా ంగ్రెస్పార్టీ అధినాయకత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు కట్టంగూర్లో నరేష్ ఒక ప్రకటన విడుదల చేస్తూ టిపిసిసి ఉపాధ్యక్షునిగా పనిచేస్తూ గత 2007 సంవత్సరం నుంచి కా ంగ్రెస్పార్టీని బలోపేతం చేస్తూ వసు_్తన్నారని, అదేవిధంగా గత ఎన్నికల్లో తుంగతుర్తి అసెంబ్లీని కాంగ్రెస్పార్టీ విజయం సాధించడంలో కిరణ్కుమార్రెడ్డి పాత్ర ఎంతో ఉందన్నారు. అధిష్టానం చామల కిరణ్కుమార్రెడ్డి కాంగ్రెస్పార్టీకి చేసిన సేవలను గుర్తించి తప్పకుండా న్యాయం చేస్తుందన్న నమ్మకం ఉందని, ఆయనకు భువనగిరి పార్లమెంట్ టికెట్ ఇస్తే విజయం తథ్యమన్నారు.

## ప్రతీక్ రెడ్డికి ఘనమైన నివాళులు

నార్కట్పల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త



రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వంకట్రెడ్డి కుమారుడు కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి 12వ వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ప్రతీక్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా చేపడుతున్న సేవా కార్యక్రమాలద్వారా ప్రతీక్ అందరి హృదయాలలో ఎల్లవేళలా బ్రతికే ఉంటారని ఆయన అన్నారు.కార్యక్రమంలో మాజి జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న, ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందన పొదుపుపై అవగాహన

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

తెలంగాణ రాష్ట్ర ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ (టిఎస్ రెడ్కో) హైదరబాద్ వారి ఆదేశానుసారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సౌజన్యంతో తెలంగాణ రాష్ట్ర ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ (టిఎస్ రెడ్కో) నల్లగొండ అధ్వర్యంలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా ఇంధన పొదుపు వారోత్సవాలు 14 డిసెంబర్ 2023నుండి 20 డిసెంబర్ 2023 వరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నిర్వహిస్తున్నట్లు అందులో భాగంగా నల్లగొండ జిల్లా హెడ్ క్వార్టర్‌లో ప్రభుత్వ పాఠశాలఐన ప్రభుత్వ ఉన్నత పాఠశాల పానగల్ నందు ఈనెల 18న ఇందన పొదుపు పై వ్యాస రచన పోటీలు, పెయింటింగ్ కాంపిటీషన్ పోటీలు నిర్వహించగా, ఈనెల 19న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్రిగూడ నందు ఇంధన పొదుపుపై వ్యాస రచన పోటీలు, పెయింటింగ్ కాంపిటీషన్ పోటీలు నిర్వహించారు. తదుపరి ప్రజలకు ఇంధన పొదుపు పై అవగాహన కల్పించుటకు విద్యార్థిని, విద్యార్థులతో పానగల్, మర్రిగూడ గ్రామములలో ఇంధన పొదుపు పై ర్యాలీలు చేపట్టడం జరిగినది. ఇట్టి కార్యక్రమములో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయునులు మరియు టిఎస్ రెడ్కో నల్లగొండ జిల్లా మేనేజర్ మర్రు పాండురంగారావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల పానగల్ ప్రధానోపాధ్యాయురాలు ప్రేమ్‌కుమారి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్రిగూడ ప్రదానోపాధ్యుడు శ్రీనివాస్‌గౌడ్, పాఠశాలల ఉపాధ్యాయ, ఉపాధ్యాయునుల సిబ్బంది ఇందన పొదుపు పై అవగాహన కల్పించారు. మరియు రేపటి తరాల కోసం ఇంధన వనరులను పొదుపుగా అందరూ ఉపయోగించుకోవాలని ఇందుమూలముగా తక్కువ వోల్టేజ్ గల ఎల్డి బల్బ్, ట్యూబు లైట్స్ మరియు బిఎల్డీసి ఫ్యాన్స్‌ను టిఎస్ రెడ్కో వారు మార్కెట్ ధరల కంటే రాయితీ తో తక్కువ ధరకు అందించడం జరుగుచున్నదని, అని ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలందరూ ఈ పరికరాలను ఉపయోగించి విద్యుత్ ను పొదుపుగా వాడుకోనగలరని టిఎస్ రెడ్కో, నల్లగొండ జిల్లా మేనేజర్ మర్రు పాండురంగారావు తెలిపారు.

# ఎంపీఎల్ పరిశ్రమ విస్తరణను నిలిపివేయాలి

దేశబోయిన నర్సింహా

చిట్యాలరూరల్, డిసెంబర్ 20, ప్రభాతవార్త



చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామ శివారులోని ఎంపీఎల్ స్టీల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ విస్తరణ పేరిట వచ్చే ఏడాది జనవరి 19న నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణను వెంటనే నిలిపివేయాలని కోరుతూ చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన దేశబోయిన నర్సింహ్మా బుధవారం చిట్యాల నాయబ్ తహసీల్దార్ రాగ్యానాయక్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలిమినేడుతో పాటు పిట్టంపల్లి, బొంగోనిచెర్వు గ్రామాల ప్రజలు ఈ పరిశ్రమ నుండి విడుదలయ్యే పొగ, దుమ్ము, ధూళి కణాలతో పరిసరాలు మసిబారడం వల్ల ఆర్థికనష్టంతోపాటు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈవిషయంపై గతంలో న్యాయస్థానంను ఆశ్రయించగా ఐదేళ్ల పరిశ్రమ మూతపడిందని, తిరిగి పరిశ్రమను యధావిధిగా కొనసాగిస్తున్నారన్నారు. ప్రస్తుతం పరిశ్రమ విస్తరణ పేరుతో వచ్చే నెల ప్రజాభిప్రాయ సేకరణకు చర్యలు చేపడుతున్నారని, పరిశ్రమ విస్తరణ చేసినట్లయితే తీవ్ర కాలుష్యంతో ప్రజలు గ్రామాల్లో ఉండలేని పరిస్థితి నెలకొంటుందన్నారు. ఎంపీఎల్ పరిశ్రమ విస్తరణను అనుమతులు ఇవ్వొద్దని, ప్రజాభిప్రాయ సేకరణను వెంటనే నిలిపివేయాలని అందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

# లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో సీటు సాధించిన కళ్యాణ్‌గౌడ్

చిట్యాలరూరల్, డిసెంబరు 20, ప్రభాతవార్త



లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ పొలిటికల్ సైన్స్‌లో ఎంఎస్సీ విద్యనభ్యసించేందుకు సోషల్ పబ్లిక్ పాలసీ విభాగంలో నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని తాళ్లవెల్లంల గ్రామానికి చెందిన సర్పంచ్ జనగాం రవీందర్‌గౌడ్ మంగ దంపతుల కుమారుడు జనగాం కళ్యాణ్ గౌడ్ సీటు సాధించాడు. ప్రస్తుతం కళ్యాణ్‌గౌడ్ ఆస్ట్రేలియాలోని యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్‌లో డిగ్రీ బ్యాచిలర్స్ ఇన్ ఎకనామిక్స్ (బిఈసీ) చదువుతున్నాడు. ఒకటో తరగతి నుండి ఇంటర్ వరకు ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో చదివాడు. డిగ్రీ ఆస్ట్రేలియాలోని యూనివర్సిటీలో బిఈసి అభ్యసిస్తున్నాడు. ఉన్నత విద్యకై లండన్ యూనివర్సిటీలో విద్యనభ్యసించేందుకు సీటును సాధించాడు. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్, ఆర్బిఐ మాజీ గవర్నర్ ఉర్జిత్ పటేల్, నోబెల్ గ్రహీత (ఎకనామి) ఆమర్థ్యసేన్ వంటి ఎందరో ప్రముఖులు విద్యనభ్యసించిన యూనివర్సిటీలో తమ కుమారుడికి సీటురావడం పట్ల తన తండ్రి ఆగ్రామ ప్రస్తుత సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్ తల్లి మంగ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల స్థాయి నుండి చదువులో ముందుండే కళ్యాణ్ ఉన్నత విద్యనభ్యసించేందుకు వేరే దేశాలకు వెళ్ళడం గర్వంగా ఉన్నదన్నారు. తమ కుమారుడు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# యల్ఐసిలో తక్షణమే వేతన సవరణ చేపట్టాలి

ఐసిఈయూ నల్లగొండ జాయింట్ సెక్రటరీ పి.బాలస్వామి

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ



భారతీయ జీవిత బీమా సంస్థలో తక్షణమే వేతన సవరణ చేపట్టాలని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్(ఐసిఈయూ) నల్లగొండ జిల్లా జాయింట్ సెక్రటరీ పెరుమాండ్ల బాలస్వామి డిమాండ్ చేశారు. ఈమేరకు తమ సమస్యల సాధన కొరకు జిల్లాలోని నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ, కోదాడ, సూర్యాపేట, చౌటుప్పల్, భువనగిరి తదితర శాఖలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో వివిధ కేటగిరిలకు చెందిన ఉద్యోగులు ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మిర్యాలగూడలో జరిగిన కార్యక్రమంలో బాలస్వామి మాట్లాడుతూ తాము తమ న్యాయ సహేతుకమైన హక్కుల సాధనకు దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను చేపడుతున్నామని, తక్షణమే అన్ని తరగతుల ఉద్యోగ నియామకాలను చేపట్టాలని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, వేతన సవరణ కొరకు తక్షణమే చర్చలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఐక్య పోరాట స్ఫూర్తితో జాయింట్ ఫ్రంట్ యొక్క ఐక్యతను బలోపేతం చేద్దామని బాలస్వామి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసిలో క్లాస్ 1 అధికారులు, యన్ఎఫ్ఐఎఫ్‌డబ్ల్యూఐ, ఎఐయల్ఈఎఫ్, ఎఐఈఈఎలు సంయుక్తంగా పాల్గొన్నారు.

# కన్నుల పండువగా మహాపడిపూజ

నకిరేకల్,డిసెంబర్ 20, ప్రభాతవార్త



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో పన్నాలగూడెం పెద్ద చెరువు పక్కన శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో నకరికల్లు వాసి నాగేశ్వరరావు మాధవి దంపతులు అయ్యప్ప గుడిలో మహా పడిపూజ బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి హోమం సుబ్రహ్మణ్య స్వామి పూజ అయ్యప్ప స్వామికికి 18 రకాల అభిషేకాలు నైవేద్యం మహాహారతి అనంతరం పడి ముట్టించుట చేశారు అధిక సంఖ్యలో స్వాములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ గురుస్వామి, గజ్జల శ్రీనివాస్ గానామృతంతో స్వాములు ఆనందోత్సవాలలో భజనలు చేశారు. ఈ కార్యక్రమంలో గుడి చైర్మన్ రఘునందన్ రెడ్డి స్వామి, నారి రామచంద్రస్వామి, ఆరాల వెంకన్న స్వామి, శేషరాజుపల్లి వీరస్వామి, సంజీవరెడ్డి స్వామి గోపిశెట్టి గిరి స్వామి, రామకృష్ణారెడ్డి స్వామి, దయాకర్ స్వామి, కదిరి రమేష్, జగదీశ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



# కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డికి ఘన నివాళి

చిట్యాలరూరల్,డిసెంబర్ 20,ప్రభాతవార్త





రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కుమారుడు కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి 12వవర్ధంతిని చిట్యాల మండలంలోని ఎలికట్టె,ఉరుమడ్ల గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ,నాయకులు కోనేటి యాదగిరిల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రతీక్‌రెడ్డి చిత్రపటానికి పూల మాలవేసి, కొవ్వొత్తులను వెలిగించి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుత్తా యాదగిరిరెడ్డి,నాగార్జున యాదగిరి, చెరుకు సైదులు, పట్ల జనార్ధన్, బొడ్డు శ్రీను, పందుల గోపాల్, చెరుకు యాదమ్మ,మేడి మనెమ్మ,కురుపటి లింగయ్య, చెరుకు శంకర్, కురుపటి రామచంద్రం, కోనేటి కృష్ణ, యాదగిరిరెడ్డి,పెంటయ్య,ఎల్లయ్య, వెంకన్న, శంకరయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు అభినందనలు

**- ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి**

చొప్పదండి ప్రభాతవార్త:

స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల చొప్పదండి విద్యార్థులు 4 గురు అండర్ 17 విభాగంలో సాఫ్ట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపి కైనట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. సాఫ్ట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఎస్. సంతోష్, బి. శేఖర్, బి. వైష్ణవి, కె. అంజలిలను ప్రధానో పాధాయయులు వి. రాజిరెడ్డి ఫిజికల్ డైరెక్టర్ కె. క్రిష్ణ ఎస్ఎంసి చైర్‌పర్సన్ మమత పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీలు నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈనెల 21 నుండి 22 వరకు రెండు రోజులు జరుగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులు పిడి క్రిష్ణ కృషితో నెట్‌బాల్, సాఫ్ట్‌బాల్‌లో విశేషంగా రాణిస్తున్నారని తెలిపారు. క్రీడలు విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసంతోపాటు క్రమశిక్షణను పెంపొందిస్తాయని జాతీయస్థాయిలో రాణిస్తే ఉన్నత చదువులతో పాటు కొన్ని కేటగిరి ఉద్యోగాలకు రిజర్వేషన్ వర్తిస్తుందని తెలిపారు. విద్యార్థులు మరింత పట్టుదలతో కృషి చేసి జాతీయ జట్టు కు ఎంపిక కావాలని ఆశిస్తు విద్యార్థులకు శుభాశీస్సులు అందజేసినారు.



# కలిసికట్టుగా పోరాడుదాం : మాజీ ఎమ్మెల్యే కిషోర్‌కుమార్

తిరుమలగిరి 20 ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించడానికి అందరం కలిసికట్టుగా పోరాడుదామని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ తుంగతుర్తి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించడానికి ప్రజలకు అందుబాటులో ఉండి నిరంతరం కృషి చేశానని చెప్పారు. ప్రజలు మార్పు కోరుకున్నారని అన్నారు. ప్రజల తీర్పును అంగీకరిస్తానని చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకుపోవడంలో కార్యకర్తలు విఫలమయ్యారని అన్నారు. నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జిగా ఉంటూ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన అందుబాటులో ఉంటానని చెప్పారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్నాం, ఐదు సంవత్సరాలు ఓపికతో పనిచేయాలని చెప్పారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం పది నెలల్లో పోతుందని బై ఎలక్షన్లు వస్తే మళ్లీ తానే పోటీ చేస్తానని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా ఎండగట్టాలని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ అభ్యర్థులను గెలిపించుకోని



బలాన్ని నిరూపించుకోని భవిష్యత్తుకు బాటలు వేయడం కోసం పోరాడుదామని చెప్పారు. ఈ సమావేశంలో ఆయిల్‌ఫెడ్ మాజీ చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక, మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని, ఎంపిపి స్నేహలత, పిఏసిఎస్ చైర్మెన్ పాలేపు చంద్రశేఖర్, మండల పార్టీ అధ్యక్షులు ఎస్.రఘునందన్‌రెడ్డి, తాటికొండ సీతయ్య, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ, మండల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించాలి

**- సీడీపీవో గంధం పద్మావతి**

తిరుమలగిరి సాగర్, డిసెంబరు 20, ప్రభాతవార్త:

విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించాలని ఐసీడీఎస్ సీడీపీవో గంధం పద్మావతి అన్నారు. బుధవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాలలో స్వరక్షా డే, బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టాలని, విద్యార్థులపై జరుగుతున్న అత్యాచారాలను నివారించాలన్నారు. మహిళలపై నేరాలు, షీ సైబర్ టీమ్ గురించి, పిల్లలు చదువు మీద శ్రద్ధ లక్ష్యంపై కృషి చేయాలన్నారు. సరైన సమయంలో పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలన్నారు. విద్యార్థులు ఆత్మస్థైర్యం ధైర్యంగా ఉండాలని, ఆపద సమయంలో టోల్ ఫ్రీ నెంబర్లు 1098, 181,100. 109 ఫోన్ చేయాలన్నారు. విద్యార్థులకు 18 సంవత్సరాలు



నిండకుండానే పెళ్లి చేయడం నేరమన్నారు. కార్యక్రమంలో కస్తూరిభా కవిత, సుల్తానా, అంగన్‌వాడీ టీచర్లు రమణ, కళావతి, పాపమ్మ, ఝాన్సీ రాణి తదితరులు ఉన్నారు.

# ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ చేస్తున్న సేవలు మరువలేనివి

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొనకొండ రమేష్**

తుంగతుర్తి, డిసెంబర్ 20 ప్రభాతవార్త:



తెలంగాణ పురపాలక శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కుమారుడు కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి 12వ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ దవాఖానాలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసి, కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులతో సమస్యలు తెలుసుకుని, విద్యార్థులకు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ పేరుతో ఎన్నో స్వచ్ఛంద సేవా కార్య క్రమాలు చేసినట్లు తెలిపారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి సంవత్సరం విద్యార్థులకు మౌలిక వసతులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కస్తూర్బాలో నెలకొన్న సమస్యలను మంత్రి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేలు దృష్టికి తీసుకుపోనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని చదువులో అభివృద్ధిలోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒరుగంటి సత్యనారాయణ, కొత్తగూడెం సర ్పంచ్ నకిరేకంటి విజయ్, కటకం వెంకటేశ్వర్లు, రాములు యాదవ్, అక్కెనపల్లి రాములు, విజయ్, రంజిత్, కాసర్ల రాములు, కాసర్ల చంద్రు, దాశోపెల్లి సతీష్, జటంగి మహేష్, నకిరేకంటి వీరన్న, కాసర్ల నాగన్న, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# చిన్నపిల్లలకు పౌష్టికాహారం అందించాలి

కొండమల్లేపల్లి 20 ప్రభాతవార్త



చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందించాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ గుండా వరలక్ష్మి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొత్తబావి గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలనకు అన్నప్రాసన ఘనంగా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన బేటి బచావో బేటి బడావో కార్యక్రమాన్ని నిర్వహించి పిల్లల తల్లులకు అవగాహన కల్పించారు. పిల్లలు పుట్టగానే ముర్రుపాలు తాగించాలని దీని వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. పౌష్టికాహారం అందిస్తే శరీర పెరుగుదలతో పాటు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్రాంతి, అంగన్‌వాడీ టీచర్ మావిళ్ల పద్మ, అరుణ, వెంకటమ్మ, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కటుంబానికి పరామర్శ

తిపురారం,20డిసెంబర్,ప్రభాతవార్త:

మండలంలోని సత్యనా రాయణపురం గ్రామానికి చెందిన కోడూరు వెంకట్రావమ్మ అనారోగ్యంతో మృతి చెందా రు.బుధవారం ఆమె మృతదేహాన్ని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి,ఎంపిపి గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్‌రెడ్డిలు సందర్శించి,. కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.వారివెంట పాక్స్ మాజి చైర్మన్ బాల్తి సత్యనారాయణ, మీనారా




## దళిత బంధు డబ్బులు ఇప్పించండని వినతి

తిరుమలగిరి 20 ప్రభాతవార్త



దళిత బంధులో అన్యాయం చేసిన వారిపై చర్యలు తీసుకోని మాకు రావాల్సిన డబ్బులను ఇప్పించాలని మండలంలోని బండ్లపల్లి గ్రామానికి చెందిన దళిత బంధు బాధితులు బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ కార్పొరేషన్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు మాట్లాడుతూ దళిత బంధు పథకంలో తమకు డబ్బులు 9 లక్షల 90 వేలు మంజూరయ్యాయని ఏజెన్సీ నిర్వాహకులు జిఎస్టీ పేరిట డబ్బులు కాజేసి లబ్ధిదారులకు 7 లక్షల 3 వేలు మాత్రమే ఇచ్చారని తెలిపారు. తాము గొర్రెల యూనిట్‌కు దరఖాస్తు చేసుకున్నామని దానిని మార్చి కిరాణా షాపుతో ఏజెన్సీ దారుడే మార్చాడని చెప్పారు. మాకు రావాల్సిన మొత్తం డబ్బులు ఇప్పించి మమ్మల్ని మోసం చేసిన ఏజెన్సీ యజమానిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోక సరిత, కోక మదమ్మ, మరియమ్మ, రేణుక, నాగలక్ష్మి, మాధవి, ఎపూరి పద్మ, మల్లమ్మ, కొమ్ము పద్మ తదితరులు పాల్గొన్నారు.

## బొడ్డు రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

తిరుమలగిరి 20 ప్రభాతవార్త



మండలంలోని వెలిశాల గ్రామానికి చెందిన బొడ్డు రమేష్ భార్య బొడ్డు ఉపేంద్ర ఇటీవల మృతి చెందారు. ఆ కుటుంబాన్ని బుధవారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించి రూ.5000, 50 కేజీల బియ్యం ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమంలో కుంభం సతీష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

తిరుమలగిరి 20 ప్రభాతవార్త



మండలంలోని తొండ గ్రామంలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఆరోగ్య విద్యలో భాగంగా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్‌బిఎస్‌కె బృందం (రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం) పాఠశాలను సందర్శించి పాఠశాలలోని విద్యార్థులకు బుధవారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు ఆరోగ్యానికి సంబంధించిన వివిధ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డా.సరళ, మమత, మండల విద్యాధికారి శాంతయ్య, ప్రధానోపాధ్యాయులు అశోక్‌రెడ్డి, ఉపాధ్యాయులు మురళి, మల్లికార్జున్, జానిబేగం, అనితకుమారి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# గెలిచినా... ఓడినా... మార్పు చెందే వ్యక్తిని కాను

**- వచ్చే ఎన్నికల్లో ప్రణాళికతో ముందడుగు వేస్తాం..**

**-మాజీ మంత్రి ఈటల రాజేందర్**



కమలాపూర్, ప్రభాత వార్త:

హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి నా హయంలోనే జరిగిందని, నేను గెలిచినా... ఓడినా... మార్పు చెందే వ్యక్తిని కాదని మాజీ మంత్రి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. కమలాపూర్ మండల కేంద్రంలోని కమ్యూనిటి హాల్ లో మాజీ మంత్రి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీల మధ్య ఘర్షణలు సహజమే. అధికార, విపక్షాల మధ్య ఘర్షణలు మామూలే. వీటికి అనేక కారణాలు ఉంటాయి అని అన్నారు. ఈ నియోజకవర్గంపై పగబట్టారు గత ముఖ్యమంత్రి కేసీఆర్ అని, గత ఎమ్మెల్యే ఎన్నికలలో ఓడిపోయిన వ్యక్తికి అధికారమిచ్చి మనపై కక్ష తీర్చుకున్నారని అన్నారు. ఈటలకు ఎలాంటి పేరు రాకూడదని నిర్ణయించుకున్నారని, కేసీఆర్ ఓడగొట్టే దమ్ము ఉన్న ఈటలను ఈ నియోజకవర్గంలో లేకుండా చేయాలనే దురుద్దేశంతోనే కేసీఆర్ ఉన్నారని విమర్శించారు. బిజెపిలో చేరిన తర్వాత కేవలం హుజురాబాద్‌లోనే కాదు, తెలంగాణలో పార్టీని బలోపేతం చేయాలని నిర్ణయించుకుని జరిగిన ఎన్నికలలో ప్రచారం చేశామని, పార్టీని గుర్తించి, గౌరవించి ఇచ్చిన బాధ్యతలను స్వీకరించానని అన్నారు. నాలాంటి నాయకులను, ఉద్యమకారులను ఎంతగానో అవమానించారని, ప్రతి పక్షాలకు చెందిన నాయకులను, ఉద్యమకారులను ప్రత్యేక తెలంగాణలో ముందుకు రాకుండా కేసీఆర్ చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గత నాలుగైదు నెలల ముందు కూడా ఇంత ప్రభావం చూపలేదని, కాంగ్రెస్ పార్టీ లిక్కర్ స్కామ్ పై చేసిన విషప్రచారం కారణంగా బిఆర్ఎస్ పార్టీకి, బిజెపికి దగ్గర సంబంధం ఉందని ప్రజలు నమ్మరని, ఇప్పుడు మన కర్తవ్యం ఒక్కటే, నేను గజ్వేల్‌లో కూడా పోటీ చేసింది బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటి కాదని చెప్పేందుకే అని, ప్రజలు కేసీఆర్ ను ఓడించాలనే ఉద్దేశ్యంతో ఉన్నారు కాబట్టి వారికి సపోర్ట్ చేయాలని అక్కడ కూడా పోటీ చేశానని తెలిపారు. ధీరుడు కొట్లాడతాడు కానీ, కన్నీళ్ళు పెట్టుకోడని నేను గతంలోనే చెప్పాను, సొమ్ము్మవరిదైనా, సోకు ప్రజలకే ఉండాలని, అలాగే ఎవరు అభివృద్ధి పనులు చేసినా స్వాగతిస్తున్నామని అన్నారు. ఇప్పుడు గెలిచిన ఎమ్మెల్యే వ్యక్తి ప్రలోభాలకు గురి చేసి చస్తాను అని బెదిరించి, కన్నీళ్ళు పెట్టి, కాళ్ళు మొక్కిన వ్యక్తికి ప్రజలు లొంగిపోయారని అన్నారు. సోషల్ మీడియాలో చిల్లరగాళ్ళు పెట్టే కామెంట్లకు మనం స్పందించాల్సిన అవసరం లేదని, ముఖ్య నాయకులతో చర్చించి, పార్లమెంట్ ఎన్నికలలో ప్రణాళికలతో ముందుడుగు వేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ శోభన్ బాబు, మండల ప్రధాన కార్యదర్శి భూపతి ప్రవీణ్, నేరెళ్ళ ఎంపిటిసి కొండం శ్రీనివాస్, కమలాపూర్ మండల ఇంచార్జీ 66వ కార్పొరేటర్ గురుమూర్తి, బిజెపి శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాగేశ్వరీలో "ప్రెషర్స్" సంబరాలు

తిమ్మాపూర్ ప్రభాతవార్త:



మండలంలోని రామకృష్ణకాలనీలో గలవాగేశ్వరీ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో యం.సీ.ఏ సీనియర్ విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థులకు ఆల్గోరిజా-2కె23 పేరుతో స్వాగతోత్సవ కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల జనరల్ సెక్రేటరీ డాక్టర్ జి.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక కారణంగా ప్రపంచం ఒక చిన్న గ్రామంగా మారిందని,విద్యార్థులు ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకునే మార్గం సుగమం అయిందని విద్యార్థులు కృత్రిమమేథస్సు మెషిన్ లర్నింగ్ వంటి అనేక అంశాలలో నైపుణ్యాలను పెంచుకొని అత్యున్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చేసిన డ్యాన్స్‌లు,నృత్యాలు అందరిని అలరించాయి.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రకాశ్ రెడ్డి,వినోద్,ప్రిన్సిపాల్ సీ.హెచ్ శ్రీనివాస్,వి.బాపూజీ అద్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

## నామకరణానికి హజరైన ప్రభుత్వ విప్ అడ్లూరి సతీమణి

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని వెంగళాయిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, సింగల్‌విండో డైరెక్టర్ తోట మల్లేశం మనువారలు నామకరణానికి ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మన్‌కుమార్ సతీమణి కాంతకుమారి హజరై పాపను అశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, ఉపాధ్యక్షులు బండారి శ్రీనివాస్, తడగొండ రాజు, ఎంపిటీసీ సభ్యులు కడారి సుప్రియ తిరుపతి, నాయకులు ఆకుల విష్ణు, పూసాల తిరుపతి, సతీష్‌రెడ్డి, కిషన్, మల్యాల ఎల్లయ్య, తిరుపతి రెడ్డి, నాంపెల్లి లక్ష్మీరాజం తదితరులు ఉన్నారు.

### నంచర్ల గ్రామ సర్పంచ్‌కు పరామర్శ

మండలంలోని నంచర్ల గ్రామ సర్పంచ్ గోలి మహేంధర్ రెడ్డి గత కొన్ని రోజుల క్రితం తలకు సర్జరీ చేసుకొని ఇంటి వద్ద ఉన్న సర్పంచ్‌ను ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్‌కుమార్ సతీమణి కాంతకుమారి పరామర్శించారు.

## రెండు గ్రామాలలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని పెగడపల్లి, నామాపూర్ గ్రామాలలో బుధవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్రను అధికారులు నిర్వహించారు. ఈ సందర్బంగా కేంద్ర ప్రభుత్వం ఆమలు చేస్తున్న సంక్షేమ ఫథకాలను ఆయా శాఖల అధికారులు ప్రజలకు అవగహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో ఎంపిడివో పుల్లయ్య మాట్లాడుతూ భారతదేశాన్ని 2047 సంవత్సరానికి అభివృద్ధి, స్వావలంబన చెందిన దేశంగా మార్చాలనే కేంద్ర ప్రభుత్వం స్వీకారం చుట్టిందన్నారు. వలసవాద జాడలను లేకుండా చేయటం, మన వారసత్వాన్ని పండుగలాగా జరుపుకోవాలని, భారత పౌరులుగా ప్రతి అధికారి, ప్రజా ప్రతినిధులు విధులను బాధ్యతతో నిర్వహిం చాలన్నారు. బిజెపి మండల అధ్యక్షులు గంగుల కొమురెల్లి మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోడి నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాల్లో అద్భుత ప్రగతిని సాధిస్తుందని అన్నా రు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను క్షేత్రస్థాయిలో ప్రతి పౌరుడు కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు మేరుగు శ్రీనివాస్, ఇనుగండ్ల కురుణాకర్ రెడ్డి, కార్యదర్శులు ప్రవీణ్, చిర్ర తిరుపతి, బిజెపి నాయకులు పల్లె మోహన్ రెడ్డి, సంకిటి రవీంధర్ రెడ్డి, చింతకింది కిషోర్ కూమార్, తడగొండ అంజన్న, అనీల్ తదితరులు ఉన్నారు.

## సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల నిర్మూలన పై అవగాహన సదస్సు

**-ఎస్ఐ సీమా ఫర్హీన్**

కమలాపూర్, ప్రభాత వార్త:



యువత మేల్కొని డ్రగ్స్ రహిత సమాజ ఏర్పాటుకు కృషి చేయాలని కమలాపూర్ మండలం ఎస్ఐ సీమా ఫర్హీన్ పేర్కొన్నారు. కమలాపూర్ మండలం అంబాల గ్రామ జడ్‌పిహెచ్ఎస్ పాఠశాల యందు విద్యార్థులకు సైబర్ నేరాలు, మారకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత గంజాయి, కొకైన్, హెరయిన్ తదితర మత్తు పదార్థాలకు బానిసై జీవితాలు నాశనం చేసుకుంటున్నారన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు , యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. టెక్నాలజీని వాడుకుని నేరగాళ్ళు డబ్బులు దోచుకుంటున్నారని అన్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇతర యాప్ లు, లింకులు, ఈ మెయిల్స్‌తో హ్యాకర్లు మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఫోన్‌లు ఓటిపి, ఓఎల్ఎక్స్, పేటిఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మేసేజ్ లకు స్పందించకూడదని అన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 టోల్ ఫ్రీ నంబర్ కు డయల్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణలో విజృంభిస్తున్న కరోనా పాజిటివ్ కేసులు

**-కొత్త వేరియంట్ పై అప్రమత్తంగా ఉండాలి**

**-మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజు**

కమలాపూర్, ప్రభాత వార్త:



తప్పిపోయింది అనుకున్న కరోనా ముప్పు... రూపం మార్చుకుని మళ్ళీ వచ్చేసింది. కరోనా జేఎస్ - 4 వేరియంట్ విజృంభిస్తుంది. రెండు రోజులుగా కొత్త వేరియంట్ తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. ఏకంగా మళ్ళీ కరోనా మరణాలను పరిచయం చేస్తోంది కనుక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కమలాపూర్ మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజు కోరారు. ఇతర దేశాలలో కరోనా మహమ్మరి మళ్ళీ విజృంభిస్తుందని మన దేశంలో కూడా ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, కేరళ వంటి రాష్ట్రాలలో కరోనా కేసులు పెరుగుతున్నాయని వారు అన్నారు. దీంతో కేంద్ర ప్రభుత్వం కూడా అప్రమత్తమైందని తెలిపారు. దేశంలో కోవిడ్ కేసుల సంఖ్య మళ్ళీ పెరుగుతుందని, ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా కరోనా కొత్త వేరియంట్ బారిన పడి ఆరుగురు మృతి చెందారని అన్నారు. ఈ తాజా పరిణామాలు ప్రజలను మళ్ళీ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని, కరోనా కేసుల పెరుగుదల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమై రాష్ట్రాలకు కీలక సూచనలు జారీ చేసిందన్నారు. ఈ వేరియంట్ లో జ్వరం, ముక్కు కారడం, గొంతునొప్పి, తలనొప్పి లక్షణాలు ఉంటాయి. కొంతమందిలో శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తునున్నట్లు వారు తెలిపారు. ఏమైనా కరోనా లక్షణాలుగా కనిపిస్తే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ని సంప్రదించాలని కోరారు. కేసులు పెరిగితే మళ్ళీ టెస్టులు చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారన్నారు. రాబోయే పండుగల సీజన్ల దృష్ట్యా ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని, మాస్కులను ధరించాలని మండల ప్రజలను కోరారు.

## సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం దేవుని తండా గ్రామ సర్పంచ్ పంతుల్ నాయక్ రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులకు బుధవారం బిఆర్ఎస్ నాయకులు చల్మెడ లక్ష్మినర్సింహ రావు పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సనుగుల సర్పంచ్ లింగంపల్లి కరుణాకర్, సింగల్ విండో చైర్మన్ జలగం కిషన్ రావు, లింగంపేట ఎంపిటిసి రమేష్ రావు, నాయకులు లింగంపల్లి రాజం తదితరులున్నారు.

# చేనేత రంగం భారతీయ సంస్కృతిలో ఒక భాగం





మొదటి పేజీ తరువాయి

తొలుత రాష్ట్రపతి పోచంపల్లిలోని శ్రీరంజన్ సిల్క్ ఇండస్ట్రీ ప్రొడక్షన్ కంట్రోల్ యూనిట్స్‌ను సందర్శించి పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం తెలంగాణ ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన పేవిలియన్ థీమ్ సందర్శించి నూలు నుండి వస్త్ర ఉత్పత్తి పరిణామక్రమాన్ని తెలియజేసే చేనేత స్టాళ్ళను పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన ఆచార్య వినోబా భావే చిత్రపటానికి రాష్ట్రపతి పూలమాల వేసి అక్కడ ఏర్పాటు చేసిన వినోభా భావే ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. మహిళలు చరఖాలతో నూలు వడకడాన్ని రాష్ట్రపతి పరిశీలించారు. అనంతరం సభా వేదికలో పాల్గొన్నారు. చేనేత రంగంలో కృషి చేస్తున్న అవార్డు గ్రహీతలు బోగ సరస్వతి, లోక్ శ్యామ్‌కుమార్, కూరపాటి వెంకటేశం, చేనేత రంగం పట్ల తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా భారత రాష్ట్రపతి ప్రసంగిస్తూ .. ఈ రోజు మిమ్మలనందరిని ఇలా కలవడం, మీ మధ్యలోకి ఇలా రావడం చాలా సంతోషంగా ఉందని, చేనేత రంగం గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ప్రోత్సాహకారంగా ఉందని, 35 లక్షల మంది ప్రతి రోజూ తమ జీవనోపాధిని పొందుతున్నారని అన్నారు. తెలంగాణలో నేసిన వస్త్రాలు ప్రపంచంలోనే ప్రఖ్యాతి గాంచాయని, పోచంపల్లి, వరంగల్, గద్వాల, నారాయణపేట, సిద్ధిపేట వస్త్రాలకు ఒక ప్రత్యేకత ఉన్నదని, వీటికి జీ.ఐ. టాగ్ రావడం జరిగిందని అన్నారు. చేనేత రంగాన్ని భవిష్యత్ తరాలకు తీసుకు వెళుతున్న మీరు నేసే చీరలను చూసి ఆనందం కలిగిందని, ఇది భారతీయ సంస్కృతిలో ఒక భాగమని అన్నారు. యూఎన్‌డబ్ల్యూటీవో ప్రపంచ పర్యాటక రంగంలో 2021 సంవత్సరంలో పోచంపల్లి ప్రాంతాన్ని పర్యాటక గ్రామంగా ప్రకటించడం పట్ల మనస్పూర్తిగా అభినందనలు తెలుపుతున్నానని, సంస్కృతి పరంపర పరిరక్షణను సాంప్రదాయాలను ముందుకు తీసుకెళ్తుతున్నారని, శాస్త్ర సాంకేతిక రంగంలో మీ కృషి ప్రశంసనీయమని, గురు శిష్య పరంపరను కొనసాగిస్తున్నారని, చేనేత రంగంలో కొత్త ఒరవడికి కృషి చేస్తున్న మీ అందరికి అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. చేనేత రంగంలో ప్రభుత్వం చేస్తున్న కృషికి అండగా ఉండాలని అన్నారు. చేనేత రంగంలోని సమస్యలను గుర్తించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. నా ప్రాంతం నుండి కొంతమందిని ఇక్కడికి తీసుకువచ్చి చేనేత రంగం పని తీరును పరిశీలించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే అని సౌకర్యాలు వాడుకొని మీరు ఇంకా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఫ్యాషన్ డిజైన్ రంగంలో పోచంపల్లి చేనేత కార్మికులు చేస్తున్న కృషి అభినందనీయమని, చేనేత కళను భావితరాలకు అందించడం కోసం మీరు చేస్తున్న ప్రయత్నం హర్షణీయమని, పోచంపల్లి చేనేత కార్మికులు ఇచ్చిన సలహాలను పరిగణలోకి తీసుకుంటానని హామీ ఇచ్చారు. పోచంపల్లి అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము అన్నారు.








# రూ. 56 వేల కోట్ల అప్పుల్లో సివిల్ సప్లయ్

**రూ. 11,500 కోట్ల నష్టంలో కార్పోరేషన్**

**ఇరిగేషన్‌లో తప్పు చేసిన వారిని వదిలేది లేదు**

**విచారణ జరిపించి తీరుతాం**

**శాసనసభ సమావేశాల్లో మంత్రి ఉత్తమ్ వెల్లడి**



ప్రభాతవార్త, సూర్యాపేట : గత ప్రభుత్వ తప్పిదాలు, అనాలోచిత నిర్ణయాల కారణంగా సివిల్ సప్లయ్ శాఖ అప్పులు, నష్టాల్లో కూరుకుపోయిందని రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం జరిగిన శాసనసభ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. సివిల్ సప్లయ్ శాఖ రూ. 56 వేల కోట్ల అప్పుల్లో కూరుకుపోగా రూ. 11,500 కోట్ల నష్టంలో ఉందన్నారు. గత ప్రభుత్వం పూర్తి స్థాయిలో సబ్సిడీ ఇవ్వని కారణంగానే రూ. 3300 కోట్ల నుండి రూ. 56 వేల కోట్లకు అప్పు చేరిందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం రేషన్ బియ్యం ఇవ్వడానికే పరిమితమైందన్నారు. ఒక్క కిలో రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వగా ఐదు కెజిలు కేంద్ర ప్రభుత్వం సరఫరా చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బియ్యంలో నాణ్యత లోపించడంతో 70-75 శాతం మంది నిరుపేదలు సదరు బియ్యాన్ని తినకుండా అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. రూ. 22 వేల కోట్ల ధాన్యం నిల్వలు రైస్‌మిల్లుల వద్ద నిల్వ ఉందన్నారు. గత కొంత కాలంగా ఆడిట్ కూడా జరపలేదని సభ దృష్టికి తీసుకువచ్చారు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు 2.50 లక్షల టన్నులు ధాన్యం కావాలని కోరినప్పటికీ రాజకీయ కారణాల నేపథ్యంలో ఆయా రాష్ట్రాలకు అమ్మలేదని ఆయన పేర్కొన్నారు. సివిల్ సప్లయ్ శాఖను గత ప్రభుత్వం అప్పుల ఊబిలోకి నెట్టివేసిందన్నారు. ఇదిలా ఉండగా ఇరిగేషన్ శాఖలో కూడా అవకతవకలు చోటుచేసుకున్నాయని, తప్పు చేసిన వారిని వదిలేది లేదని, విచారణ జరిపించి తీరుతామని ఉత్తమ్ పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును లక్ష కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి నిర్మిస్తే ఎంత ఆయకట్టు పెరిగిందో గత ప్రభుత్వమే చెప్పాలన్నారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టును రూ. 25 వేల కోట్లు ఖర్చు పెట్టి నిర్మిస్తే పెరిగిన ఆయకట్టు శూన్యమన్నారు. మేడిగడ్డ బ్యారేజి ఐదు ఫీట్లు కుంగిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. మేడిగడ్డలో జరిగిన అవినీతిని బయటపెడతామన్నారు. సీతారాంసాగర్ ప్రాజెక్టు కింద కూడా కొత్తగా ఆయకట్టు పెరగలేదని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టు గోడలకు బీటలు వచ్చాయన్నారు. ఇరిగేషన్ శాఖలో చోటుచేసుకున్న అక్రమాలు, అవకతవకలపై విచారణ జరిపించే విషయంలో వెనకడుగు వేసేది లేదన్నారు. గత ముఖ్యమంత్రి కూడా అవినీతి చోటుచేసుకున్నా పట్టనట్లుగా వ్యవహరించారన్నారు. గత పాలకుల ఒత్తిడితోనే కాంట్రాక్టర్లు, అధికారులు నోరు మెదపని పరిస్థితి నెలకొందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కాగ్ ఇచ్చిన నివేదిక వివరాలను ఉత్తమ్ సభ దృష్టికి తీసుకువచ్చారు. ఇరిగేషన్, సివిల్ సప్లయ్ శాఖల్లో తప్పిదాలు చోటుచేసుకున్నాయని ప్రజలు, సభ్యులంతా గమనించాలని ఉత్తమ్ పేర్కొన్నారు.

# పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డిఎస్పీ నాగభూషణం



నూతనకల్, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను డిఎస్పీ నాగభూషణం బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లోని రికార్డులను పరిశీలించి కేసుల నమోదు ప్రక్రియ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ సిబ్బందికి చట్టపరమైన విధి విదానాలపై సలహాలు సూచనలను ఇవ్వడంతో పాటు ప్రజలతో మమేకమై నేరాల సంఖ్యను తగ్గించడానికి , ప్రజలను ప్రశాంత వాతావరణంలో ఉంచేందుకు ప్రతి ఒక్క రక్షకుడు కృషి చేయాలని అన్నారు. అనంతరం మండల కేంద్రంలోని విజయమేరీ పాఠశాలలోని విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఫోన్‌పే, గూగుల్ పే, బ్యాంక్ అకౌంట్ తదితర ఎకౌంట్ల పిన్ నెంబర్, ఓటిపి నెంబర్లను ఎట్టి పరిస్థితుల్లో ఇతరులకు తెలియజేయరాదని, ఎవరైనా సైబర్ నేరగాళ్లు మీ ఎకౌంట్‌లను హ్యాక్ చేసినట్లయితే 1930 నెంబర్‌కు వెంటనే ఫోన్ చేసి వివరాలను తెలియపరిచినట్లయితే మీ ఎకౌంటుకు రక్షణ కల్పించే ఏర్పాటు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకట్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య, అమృత్, విజయ్, కృష్ణ, శ్రీనివాస్, హరి, నారాయణ, తిరుపతయ్య, నరేష్, బాలకృష్ణ, ఉపాధ్యయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ్ సహకారంతో మొదలుకానున్న ప్రధాన రహదారి పనులు

**కోర్టు కేసు విత్‌డ్రా చేసుకున్న నాయకులు**

**హుజూర్‌నగర్ మెయిన్‌రోడ్డు నిర్మాణానికి లైన్ క్లియర్**

**హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 20 ప్రభాతవార్త :** హుజూర్‌నగర్ ప్రధాన రహదారి పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. పట్టణంలోని ఇందిరాసెంటర్ నుంచి పాతబస్టాండ్ వరకు ఉన్న పట్టణ ప్రధాన రహదారి పనుల్లో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒకపక్క రోడ్డు నిర్మాణం జరిగి కోర్టుకేసు వల్ల నిలిచిపోయిన మరోవైపు రోడ్డు పనులు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మొదలుకానునాన్నయి. దీంతో హుజూర్‌నగర్ పట్టణంలో చక్కటి ప్రధాన రహదారితో అభివృద్ధివైపు దూసుకుపోనుంది. నాలుగు సంవత్స క్రితం రహదారి పనులు, తాగునీరు పైపులైన్ విషయంలో మున్సిపల్ పాలకవర్గం, ఎమ్మెల్యే తీరుపై కొంతమంది కాంగ్రెస్ కౌన్సిలర్లు, నాయకులు ప్రధాన రహదారి నిర్మాణ అవకతవకలపై హైకోర్టులో కేసు వేయడం జరిగింది. దాంతో ఒకవైపు పూర్తి సిసి రోడ్డు నిర్మించిన తర్వాత రెండవవైపు పనులు జరగకుండానే నిలిచిపోయింది. ఇటీవల ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హుజూర్‌నగర్ ఎమ్మెల్యేగా ఎన్నికై రాష్ట్ర మంత్రిగా నియమించబడిన తర్వాత ఈ రహదారి నిర్మాణం విషయంలో అభివృద్ధి అడుగు మొదలైంది. గతంలో స్వపక్ష విపక్షంగా ఉన్న కొంతమంది నేడు కాం గ్రెస్‌లోఉండటంతోపాటు పట్టణ అభివృద్ధిపై దృష్టి పెట్టిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కేసు వెనక్కి తీసుకునేలా చేయడంతో హుజూర్‌నగర్ రోడ్డు విషయంలోఉన్న ఆటంకాలు తొలగిపోయి రహదారి నిర్మాణం పూర్తికానుంది. దీంతో హుజూర్‌నగర్ ప్రజలు మంత్రి ఉత్తమ్ రోడ్డు నిర్మాణం కోసం చొరవ తీసుకోవడంపట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

